విలేకరులు కావలెను
TV6 NATINAL NEWS CHANNEL
కదిలించే వార్త తెలుగు దినపత్రికకు
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:
99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 158 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 29 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

థాయ్‌లాండ్‌లో వరద విలయం

సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లో అత్యధికంగా 110 మంది మృతి

36 లక్షల మంది ప్రజలు ప్రభావితం

భారీ వర్షాలతో మునిగిపోయిన హ్యాట్ యాయ్ నగరం



ఢిల్లి : దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో మిగతా..2లో

## కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకున్నారని ఆరోపణ

ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని విమర్శ

విద్యార్థుల త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందన్న మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు దీక్షా దీవస్ పేరుతో మరోసారి సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని ఆయన విమర్శించారు. మూడు రోజులకే దీక్షను ముగించి కేసీఆర్ పలాయనం చిత్తగించారని, దీంతో విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల నిరసనల కారణంగానే మిగతా..2లో

## గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని చూసిందన్న లోకేశ్



- 15 బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల శంకుస్థాపనపై మంత్రి హర్షం
- అమరావతిలో పనులు జెట్ స్పీడ్‌లో జరుగుతున్నాయని వ్యాఖ్య
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించిన లోకేశ్

అమరావతి : రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, కూటమి ప్రభుత్వం మిగతా..2లో

# రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి

- అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన నిర్మలా సీతారామన్
- రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలని ఆదేశం




అమరావతి : దేశానికి పౌష్టికాహారం అందించే రైతులకు అంతకుమించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే బాధ్యత బ్యాంకులపై ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ అమరావతిలో ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేసి సరిపెట్టకుండా రాజధాని నిర్మాణానికి భూములు త్యాగం చేసిన రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుందని ఆకాంక్షించారు. విభజిత ఆంధ్రప్రదేశ్?కు ఎంత వేగంగా సాయం చేయాలో చేయండి అని తనకు ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించినట్లు

## పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి కదలికలు




- ★పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో కలకలం
- ★ఆయన సమీపంలో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తి
- ★సదరు వ్యక్తి వైసీపీ కార్యకర్తగా గుర్తింపు
- ★అతనిపై కోనసీమ ఎస్పీకి ఫిర్యాదు చేసిన డీసీఎం కార్యాలయం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో భద్రతాపరమైన ఆందోళన మిగతా..2లో

## నయా భారత్' ఎవరికీ తలవంచదు

### ఉడుపిలో ప్రధాని మోదీ

- ఉడుపిలో మోదీ రోడ్ షో
- శ్రీ కృష్ణ మఠం సందర్శించిన ప్రధాని




ఢిల్లి : నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్? సుదర్శన్? చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం.

## గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?' పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్




గాలి కాలుష్యంపై పార్లమెంట్‌లో చర్చించాలని రాహుల్ గాంధీ డిమాండ్


ఢిల్లి : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్? ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్? 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. "నేను కలిసిన ప్రతీ తల్లి ఒకటే మాట చెబుతోంది.

## డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్

# రెండు రోజులు ఇండియాలోనే!

- పుతిన్ భారత్ పర్యటన ఖరారు
- వచ్చే నెలలో హస్తినకు రష్యా అధ్యక్షుడు

ఢిల్లి : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారు అయ్యింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో పుతిన్ భారత్?లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ 23వ ఇండియారష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. పుతిన్ భారత పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని ఎంఈఏ పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తోన్న సమయంలో పుతిన్ రాక ప్రాధాన్యం సంతరించుకుంది.



### ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన మన దేశంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మోదీ–పుతిన్ ద్వైపాక్షికంగా భేటీ కానున్నారు. ఆయన గౌరవార్థం భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రష్యా ఆర్థిక వ్యవస్థకు భవన నిర్మాణం, మిగతా..2లో

## నేటితో మెట్రోకు 8 ఏళ్లు.. 80 కోట్ల మంది ప్రయాణం



- హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా ఏడేళ్లు పూర్తి
- ప్రయాణికుల్లో 51 శాతానికి పైగా ఉద్యోగులేనని సర్వేలో వెల్లడి
- రూ.43,848 కోట్లతో రెండో దశ విస్తరణకు ప్రభుత్వ ప్రణాళికలు

హైదరాబాద్: నగరవాసులకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్న హైదరాబాద్ మిగతా..2లో

## గ్రామ పంచాయతీ ఎన్నికలు..

# రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

- డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన
- మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన




హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా

# రైల్వే స్టేషన్ అభివృద్ధి

- హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడి
- నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడి



హైదరాబాద్: హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

మొదటి పేజి తరువాయి

## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు...
# 145 మంది మృతి

సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు. గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

## పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో
# అపరిచిత వ్యక్తి కదలికలు

కలిగించే సంఘటన చోటుచేసుకుంది. ఈ నెల 26న ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో, ఓ అపరిచిత వ్యక్తి ఆయనకు అత్యంత సమీపంలో అనుమానాస్పదంగా సంచరించడం కలకలం రేపింది. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్రంగా పరిగణించి, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరింది. వివరాల్లోకి వెళితే, నవంబర్ 26న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజోలు నియోజకవర్గంలోని శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో, అధికారులతో ఆయన మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి ఆయనకు చాలా దగ్గరగా ఉంటూ అనుమానాస్పదంగా తిరిగాడు. ఆ తర్వాత జరిగిన ఇతర కార్యక్రమాల్లోనూ అతని కదలికలు అసాధారణంగా ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, సదరు వ్యక్తి రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తగా తెలిసింది. అతని వ్యవహార శైలి, నిరంతరం ఉప ముఖ్యమంత్రికి సమీపంలోనే ఉండేందుకు ప్రయత్నించడం వంటి అంశాలు పలు అనుమానాలకు తావిచ్చాయి. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు వెంటనే స్పందించారు. ఈ విషయాన్ని కోనసీమ జిల్లా ఎస్పీకి అధికారికంగా తెలియజేశారు. ఆ వ్యక్తి కదలికలపైనా, అతనికి కార్యక్రమ పాస్ ఎలా లభించిందనే దానిపైనా తమకున్న సందేహాలను వివరించారు. ఉన్నత స్థాయి భద్రత ఉండే ఉప ముఖ్యమంత్రి కార్యక్రమానికి అతను ఎలా ప్రవేశించాడనే కోణంలో లోతైన విచారణ జరపాలని కోరారు. ఈ ఫిర్యాదుతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. సదరు వ్యక్తి ఎవరు, అతని నేపథ్యం ఏంటి, అతని ఉద్దేశం ఏమిటనే దానిపై విచారణ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

## గత ప్రభుత్వం అమరావతిని
# నాశనం చేయాలని చూసిందన్న లోకేశ్

అధికారంలోకి వచ్చాక నిర్మాణాలు జెట్ స్పీడ్‌లో సాగుతున్నాయని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం అమరావతిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. రూ.1334 కోట్ల పెట్టుబడితో ఈ సంస్థలు తమ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ప్రయత్నించారు" అని ఆయన ఆరోపించారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారని విమర్శించారు. రైతులు మాత్రం 'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని' నినాదంతో పోరాడారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా 'జై అమరావతి' అంటూ ముందుకు సాగారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ రాజధానిని ఆపడం ఎవరి ఇంట్లో లైట్ స్విచ్ కాదని లోకేశ్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమె నిరాడంబరతకు హ్యాట్సాఫ్ చెబుతూ, మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి వాటికి ప్రచారం కల్పించారని ప్రశంసించారు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవడంలో విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని వివరించారు. రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్న ఈ 'బ్యాంక్ స్ట్రీట్' నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని లోకేశ్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు..
# రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

ఆయన పర్యటన సాగుతుంది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

## నేటితో మెట్రోకు 8 ఏళ్లు..
# 80 కోట్ల మంది ప్రయాణం

మెట్రో రైలు ఏడేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని నేటితో ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ, లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మెట్రో, ఇప్పుడు రెండో దశ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరంలో 69.2 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో మెట్రో సేవలు అందిస్తోంది. నిత్యం సుమారు 4.80 లక్షల మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 51.5 శాతం మంది ఉద్యోగులే ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. త్వరగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు 30.3 శాతం మంది, విద్యార్థులు 6.1 శాతం మంది మెట్రోను ఆశ్రయిస్తున్నారు. 2017 నవంబర్ 29న ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 80.21 కోట్ల మంది మెట్రోలో ప్రయాణించినట్లు అంచనా. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. 2012లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో రూ.14,132 కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండో దశ విస్తరణపై దృష్టి సారించింది. మొత్తం ఎనిమిది కారిడార్లలో 163 కిలోమీటర్ల మేర కొత్త లైన్లను రూ.43,848 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్) కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. 2026 మార్చి నాటికి వీటికి అనుమతులు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రెండో దశ పూర్తయితే మహానగర రవాణా వ్యవస్థలో మెట్రో మరింత కీలకం కానుంది.

## కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను
## ఉపయోగించుకున్నారని ఆరోపణ



కేసీఆర్ తన దీక్షను కొనసాగించారని ఆయన వివరించారు. కేవలం కేసీఆర్ వల్లే తెలంగాణ రాలేదని, విద్యార్థుల ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీలు ఎంతోమంది ఆత్మార్పణం చేసుకున్నారని ఆయన అన్నారు. వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వస్తే, కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

సీతారాం వెల్లడించారు. ఆహార భద్రత కోసం ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్?కు మౌలిక సదుపాయాలు కల్పించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణం తన భుజాలపై మోస్తున్న సీఎం చంద్రబాబుని చూసి అంతా గర్వపడాలని నిర్మలా సీతారామన్ తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆస్ట్రో ఫిజిక్స్ వంటి అత్యాధునిక సైన్స్?ను అందిపుచ్చుకునే రాజధానిగా అమరావతి అవతరిస్తోందని ఆమె కొనియాడారు. ఐఐఏతో చేసుకున్న ఒప్పందం భవిష్యత్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతుందన్నారు. కుటుంబంలో 3, 4 తరాలు ఒకప్పుడు బెనారస్ వెళ్లి సైన్స్ చదవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. శంకుస్థాపన కంటే ఎంఓయూలు ఆకట్టుకున్నాయి: ప్యూర్ సైన్స్ విషయంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్?తో ఎంఓయూ తనను చాలా ఇంప్రెస్ చేసిందన్నారు. భారతదేశంలో చాలా ప్లానిటోరియంలు ఉన్నాయని కాని అమరావతిలో వచ్చేది రియల్





టైంలో కనిపిస్తుందని తెలిపారు. ఈ బ్యాంకుల శంకుస్థాపన కంటే ఎక్కువ ఈ ఎంఓయూ ఆకట్టుకుందని వెల్లడించారు. స్కూలు పిల్లలతో టూర్?కు టిబెట్ వెళ్తే అక్కడ ఉన్న బుద్దిస్ట్?లు నాగార్జునుడి రసాయనశాస్త్రం గురించి మాట్లాడుకుంటున్నారని ఇది ఏపీ సైన్స్ పరిజ్ఞానం సత్తా అని అన్నారు. పండ్లు, కూరగాయల హబ్?గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేదుకు బ్యాంకులు సహకరించాలని కేంద్రమంత్రి సూచించారు. ఆహార అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఎన్నో సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదు: రాజధాని నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించడం ఒక యజ్ఞం లాంటిదని నిర్మలాసీతారామన్ అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదని తెలిపారు. ఒకే చోట ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా కంపెనీలు ఉండటం చాలా అరుదు అని చెప్పారు. భవిష్యత్‌లో రాజధాని నిర్మాణమంటే అమరావతిని స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు. రైతుల పంట రవాణాకు ప్రత్యేక రైళ్లు వెళ్తున్నాయని మహారాష్ట్ర నుంచి అరటికాయలు, తమిళనాడు నుంచి కొబ్బరి రవాణా అవుతున్నాయని తెలిపారు. కూరగాయలు, పండ్లకు ఏపీని హబ్‌గా చేసి, ఉత్పత్తుల రవాణాకు సీఎం ఆలోచిస్తున్నారని అందుకు బ్యాంకులు సహకరించాలని నిర్మలా సీతారామన్ సూచిచారు.

# నయా భారత్' ఎవరికీ తలవంచదు: ఉడుపిలో ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్? సుదర్శన్? చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం. 'ధర్మో రక్షతి రక్షితః' అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి మేము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను ప్రకటించాం. దీని ద్వారా శత్రువులు మన దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది" అని అన్నారు. పాక్ ముష్కరులు పహల్గాం దాడి చేసిన తర్వాత, ప్రతీకారం తీర్చుకోవాలనే దృఢ సంకల్పంతో మన దేశం ఆపరేషన్? సిందూర్ చేపట్టిందని మోదీ పేర్కొన్నారు. "పహల్గాం ఉగ్రదాడిలో మన కర్ణాటకకు చెందిన సోదరులు, సోదరీమణులు బాధితులయ్యారు. మునుపటి ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత ఎలాంటి ప్రతీకార దాడులు చేయలేదు. కానీ ఇది సరికొత్త భారతదేశం. శాంతిని ఎలా స్థాపించాలో, దానిని ఎలా కాపాడాలో మాకు తెలుసు. అందుకే మా ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనిని దేశం మొత్తం చూసింది" అని మోదీ పేర్కొన్నారు. పాక్? ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్? మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్?, పీవోకేల్లోని ఉగ్రస్థావరాను మట్టుబెట్టి, అనేక మంది ముష్కరులను హతమార్చిన విషయం



తెలిసిందే. ఇక, కర్ణాటకలో చేపట్టిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాల్గొన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కృష్ణమందిరి ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం.

# గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?'- పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్

మొదటి పేజి తరువాయి



మా పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని బాధపడుతున్నారు. దీనిపై వారంతా అలసిపోయి భయపడుతున్నారు. పిల్లలు మన ముందే ఇబ్బందులకు గురవతున్నారు. అయినా ప్రధాని మోదీ ఎలా నిశబ్దంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక, జవాబుదారీతనం చూపించడం లేదు? తక్షణమే గాలి కాలుష్యంపై సమగ్రంగా పార్లమెంట్?లో చర్చించాలి. ఈ హెల్త్ ఎమర్జెన్సీని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మన పిల్లలకు ఎలాంటి సాకులు, అడ్డంకులు లేకుండా స్వచ్ఛమైన గాలి అందించాలి. ప్రతి ఒక్కరు గాలి కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దిల్లీలో ఉంటున్న నిరుపేద వ్యక్తి నుంచి ధనికుల వరకు అందరూ దీని బారిన పడుతున్నారు. నేను కూడా మీరు పీల్చే గాలినే పీలుస్తున్నాను. నా మేనకోడలు, మేనల్లుడు కూడా ఇదే గాలిని పీలుస్తూ పెరిగారు. దీని నుంచి మీరు తప్పించుకునేందుకు మరో మార్గం లేదు. దిల్లీలో కాలుష్యానికి దాని వల్ల ప్రయోజనం పొందే వారు ఉండడమే కారణం. సరిగ్గా చెప్పాలంటే వారు మీకంటే చాలా శక్తమంతమైనవారు. ఈ శక్తితో రాజకీయాలను ప్రభావితం చేస్తారు. దిల్లీలో కాలుష్యానికి 500 నుంచి 1000 పరిశ్రమలు కారణం అనుకుంటే వారందరికి రాజకీయ శక్తి అండగా ఉంది. అదే సాధారణ ప్రజలు వీటిని పట్టించుకోలేరు అదే సమస్య."

**రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత**

గాలి కాలుష్యం కారణంగా దేశంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు రోజూ 500 మంది మరణిస్తున్నారని రాహుల్ గాంధీతో సమావేశం సందర్భంగా ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇంకా దీనిని హెల్త్? ఎమర్జెన్సీగా భావించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కనీసం హెల్త్ అడ్వైజరీ కూడా కేంద్రం జారీ చేయలేదని మరో మహిళ ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే 10 ఏళ్లలో ఇదో పెద్ద బాంబులా మారుతుందని అన్నారు. మరోవైపు పార్లమెంట్?లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నవంబర్? 30న సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్? కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. 10 జన్?పథ్?లో ఉన్న సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరగనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

# డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్- రెండు రోజులు ఇండియాలోనే!

మొదటి పేజి తరువాయి

ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, జౌళి రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేల మందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. "రష్యా అధ్యక్షుడు పుతిన్? భారత పర్యటన ఇరుదేశాలకు ముఖ్యమైంది. రష్యా- భారత్? సంబంధాలపై కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు రాజకీయ, వాణిజ్య, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధిపై సమగ్రంపై చర్చించనున్నారు. ఇంకా వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపైన చర్చించనున్నారు. అన్ని కీలక అంశాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బృందంతో పుతిన్? చర్చలు జరపనున్నారు."



**రష్యా అధికార మీడియా**

**2021 తర్వాత భారత్?కు ఇప్పుడే**

2021 తర్వాత పుతిన్ భారత్‌కు మళ్లీ ఇప్పుడే వస్తున్నారు. గతేడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండుసార్లు భేటీ అయ్యారు. 2024 జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. ఆ సందర్భంలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్' అందుకున్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యాలోని కజాన్‌లో వీరిద్దరూ మరోసారి సమావేశమయ్యారు. ఇక, ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు కొద్ది రోజుల క్రితం జరిగిన షాంఘై సహకార సంస్థ దేశాధినేతల మండలి సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయ్యారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ సన్నిహితుడు నికోలాయ్ పాత్రుషేవ్ కూడా సమావేశమయ్యారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరూ ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ఆ సమయంలో చర్చించారు.

# ఆంధ్ర పాలకుల కథ- తెలంగాణ వ్యథ-18

ఆంధ రాష్ట్రంలో తెలంగాణను కలిపిన తర్వాత సుమారు పన్నెండేండ్ల పాటు సాగిన అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలు, నిధుల దోపిడీల గురించి నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దృష్టికి తెలంగాణవాదులు తీసుకువెళ్లారు. కానీ, ఆమె పట్టించుకోకపోవడంతో, ఆ తర్వాతి సంవత్సరాల్లోనూ దోపిడీలు, అణచివేతలు, అన్యాయాలు నిరాటంకంగా కొనసాగాయి. 1969 నుంచి 2000 దాకా ఎంత నిధుల మళ్లింపు జరిగిందో, తర్వాత కాలంలో అంతకు రెట్టింపు జరిగింది. ప్రభుత్వ గణాంకాలే అందుకు సాక్ష్యం. హైదరాబాద్ ఆదాయం, ఈ నగరానికి పెట్టిన ఖర్చులను గమనిస్తే ఆంధ్ర పాలకులు ఈ సుందర నగరాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ నిధుల దోపిడీ గురించిన గణాంకాలను ఈ వ్యాసంలో పొందుపరిచాను. అవి చూస్తే, 2003-2007 మధ్యలో ఆంధ్రకు, రాయలసీమకు ఎన్ని కోట్ల రూపాయలను తరలించారో మనకు తెలుస్తుంది. నాలుగు సంవత్సరాల్లో దాదాపు రూ.30 వేల కోట్లకు పైగా దోపిడీ చేయగలిగిన రాజకీయ బకాసురులు యాభై రెండున్నరేండ్ల పాలనలో ఈ లెక్కన దాదాపు రూ.20 లక్షల కోట్ల తెలంగాణ నిధులు మాయం చేసి ఉంటారని అంచనా. ఆ రోజుల్లో తెలంగాణ, హైదరాబాద్ ఆదాయంలోంచి ఈ ప్రాంతంలో అప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే, బహుశా ఈ రోజుకీ ఉమ్మడి రాష్ట్రం ఉండేదేమో! దురాశ దుఃఖమునకు చేటు! పైగా హైదరాబాద్‌ను తామే కట్టామని, ప్రపంచ పటంలో నిలిపామని గొంతు చించుకుంటూ, గుండెలు బాదుకునే వాళ్లకి ఈ లెక్కలు సరిపోతాయా నిజాలేమిటో గ్రహించడానికి? నిజానికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ కొలమానాల్లో భాష అనేది లేదు. భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాలు, వాటి కంటే ముఖ్యంగా ఆర్థికాంశాలు కీలకమైనవి. 1953 నాటికి 120 కోట్ల రూపాయల వార్షికాదాయం ఉన్న తెలంగాణను 22 కోట్ల ఆదాయమున్న ఆంధ్ర రాష్ట్రంలో కలిపితే, తెలంగాణ ప్రాంతం ఆర్థిక దోపిడీకి గురవుతుందని ఊహించిన ఫజల్ అలీ ఈ సంపన్న రాష్ట్రాన్ని ప్రత్యేకంగానే ఉంచాలని, ఆంధ్రతో కలపవద్దని సిఫారసు చేశారు. ఆయన అనుమానాలే నిజమయ్యాయి. ఆవురావురుమంటున్న వాడు కంచంలోని అన్నమంతా తినేశాడు! ఇప్పుడు తెలుస్తోంది ఎవరి సొమ్ము ఎవరు మింగారో. నాలుగేండ్లలో ఆంధ్ర, రాయలసీమ ఆదాయం కేవలం రూ.17,270 కోట్లు, వారి ఖర్చు మాత్రం రూ.25,794 కోట్లు. హైదరాబాద్‌ను కలుపుకొని తెలంగాణ జిల్లాల ఆదాయం రూ.54,751 కోట్లు. అయితే, ఇక్కడ వెచ్చించిన ఖర్చు మాత్రం 27,059 కోట్లు. అంటే ఏటా సుమారు సగం తెలంగాణ నిధులు వలస పాలకుల దోపిడీకి గురయ్యాయి. నిజానికి తెలంగాణ జిల్లాల మీద ఖర్చు పెట్టామని ఆంధ్ర పాలకులు చూపించిన లెక్కల్లో కూడా నిజం లేదు. వారు అంత డబ్బు ఈ ప్రాంతానికి వెచ్చిస్తే అర్ధ శతాబ్దం పాటు మొత్తం 9 జిల్లాలు ఎందుకు వెనుకబడి ఉండిపోయాయి? ఈ ఆదాయం కాక, కేంద్ర నిధులు ఈ వెనుకబడ్డ జిల్లాల పేరు చెప్పి తెచ్చుకున్నవి కూడా ఆంధ్ర పాలకుల అక్రమ, అవినీతి సొమ్ముగా మారిపోయింది. వారి 58 ఏండ్ల పాలనలో ప్రతి సంవత్సరం కూడా రాష్ట్ర ఉమ్మడి ఆదాయంలో తెలంగాణ జిల్లాలు, హైదరాబాద్ కలిపి 75.95-76.72 శాతమైతే, ఆంధ్ర, రాయలసీమ వారి ఆదాయం 23.28-25.65 శాతం మాత్రమే ఉండింది. ఈ లెక్కలన్నీ ప్రభుత్వ అధికారిక గణాంకాలే! ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి, వారు ఈ ఆరు దశాబ్దాల్లో ఎంత దోపిడీకి గురై, వెనుకవేయబడ్డారో! నిజానికి ఈ తరలించిన తెలంగాణ నిధులు ఆంధ్ర, రాయలసీమ సామాన్య జనాల అభివృద్ధికి ఉపయోగపడినా తెలంగాణ ప్రజలు సంతోషించేవారు. ఆంధ్ర ప్రాంతంలో ఇన్ని కోట్లతో ఒక చక్కటి నగరం, పరిశుభ్రత, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించగలిగేవారు ఆంధ్ర పాలకులు. కానీ, వారికి ఆ ప్రాంతం మీద, అక్కడి సామాన్య ప్రజల మీద ఏ మాత్రం అభిమానం లేదనీ, పూర్తి స్వార్థపరత్వంతో వారిని నిర్లక్ష్యం చేశారనీ 1953 నుంచే రుజువైంది. ఈ నాటికీ బీహార్ ప్రజల లాగా ఆంధ్ర ప్రజలు హైదరాబాద్‌కు కూలీకి వస్తారంటే, ఆ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలి. 11 సంవత్సరాల్లో తమ రాష్ట్రానికి ఒక చిన్న రాజధాని కట్టలేని దద్దమ్మలు వారి నాయకులు! పైగా 1591లో అన్ని హంగులతో నిర్మింపబడిన అద్భుత నగరం హైదరాబాద్ వారి వల్ల అభివృద్ధి చెందిందని గప్పాలు కొడతారు. భూ కబ్జాలు చేసి వారి వ్యాపారాలు- స్కూళ్లు, కాలేజీలు,



హోటళ్లు, హాస్పిటళ్లు స్థాపించుకొని స్థానికులను దోచుకున్నారు తప్ప హైదరాబాద్‌కు వారు అర్ధ శతాబ్ది పాలనలో ఒరగబెట్టిందేమీ లేదు. సంపద పోగేసుకొని, వనరులు దోచుకొని, హైదరాబాద్ ఆదాయంలో ఈ నగరం కోసం వెచ్చించిన ఖర్చు పైన టేబుల్‌లో చూశాం కదా! మరి, ఒక నగరాన్ని ఇంత అభివృద్ధి చేయగలిగిన సమర్థులైతే 1953లో కర్నూలును ఎందుకు రాజధానిగా మలచలేదు? 2014లో 29 పల్లెలలో 34 వేల ఎకరాల వ్యవసాయం నాశనం చేసి గొప్ప రాజధాని అమరావతిని నిర్మిస్తామని చెప్పిన మాటేమైంది? ఆ ప్రాంతం ఇంకా మీటర్ల లోతు నీళ్లల్లో ఎందుకు ఉంది? ఆంధ్ర ప్రజలారా, ఆలోచించండి. ఇంక తెలంగాణ నిధులు నిశ్శబ్దంగా ఆంధ్రకు తరలిపోయాయి కాబట్టి, సామాన్య జనాలకు వాటి గురించి తెలియలేదు. విద్యావంతులైన యువతకు గట్టిగా తగిలిన దెబ్బ ఉద్యోగాల విషయంలో. గుంటూరులో ఒక్క తమిళుడికి ఉద్యోగం ఇచ్చారన్న నెపంతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారంభించిన ఆంధ్ర నేతలు, తాము మాత్రం తెలంగాణలో వేల ఉద్యోగాల దోపిడీకి పాల్పడ్డారు. పరీక్షల నిర్వహణలోనూ, మార్కులు వేయడంలోనూ వివక్ష చూపించి, అత్యధిక ఉద్యోగాల్లో ఆంధ్ర వారిని నియమించారు. వారి నిరసనలను చూసి 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 610 జీవో విడుదల చేసి గిర్‌గ్లానీ అనే ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఒక కమిషన్‌ను నియమించారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## బంధమా బతుకా దాంపత్యంలో ఏది ముఖ్యం

ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఒక తీర్పు హిందూ మహిళలకు భారత రాజ్యాంగ నీతి పూర్తిగా వర్తించే స్థితి ఇంకా ఏర్పడలేదని చాటుతున్నది. వివాహబంధంలో ఉండగా భర్త నుంచి విడిపోయి వేరొక పురుషునితో సహజీవనం చేస్తున్న మహిళకు ఆ మాజీ భర్త నుంచి, అతడి తరపు పోలీసు జోక్యం నుంచి రక్షణ కల్పించడానికి తిరస్కరిస్తూ నవంబర్ 15న ప్రయాగ్‌రాజ్ హైకోర్టు తీర్పు చెప్పింది. పురుషాధిక్య ఆధిపత్య భావజాల స్ఫూర్తితో రూపొందిన 1955 నాటి హిందూ వివాహ చట్టాన్ని ఉల్లంఘించడం సాధ్యం కాదని ఈ తీర్పు అర్థం. భర్తల దుర్మార్గం నుంచి రక్షణ కోసం, వైవాహిక 'జైలు' నుంచి తప్పించుకొని పారిపోయేవారిని మెడపట్టుకొని తిరిగి ఆ జైలుకే పంపించడం మానవీయమా? "వర్గానికి వర్గానికి మధ్య, స్త్రీ పురుషుల మధ్య (జెండర్ల మధ్య) అసమానత హిందూ సమాజం ఆత్మ. దానిని విడిచిపెట్టి ఆర్థిక సమస్యలకు సంబంధించిన చట్టాలు చేసుకొంటూపోవడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే. పేడకుప్ప పైన మేడ కట్టడమే," అని అంబేడ్కర్ తన హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ తిరస్కరించినప్పుడు మంత్రి పదవి నుంచి తప్పుకొంటూ సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. మహిళను విముక్తం చేయడమన్న తన లక్ష్యం నెరవేరనందుకు నిరసనగానే అంబేడ్కర్ రాజీనామా చేశారు. సంప్రదాయ హిందూ సమాజంలో మహిళది రెండవ స్థాయి పౌరసత్వమే. దాని నిర్మాణం ప్రకారం ఆమె బతుకు ఆశయం పురుషుడి అడుగులకు మడుగులొత్తడమే. మన దేశాన్ని ఇప్పుడు పరిపాలిస్తున్న శక్తుల గురువైన ఆరెస్సెస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ చెప్పిన ధర్మ సూత్రమూ ఇదే. భర్తకు సేవ చేయడమే భార్య పని అని 2013 జనవరిలో ఆయన స్పష్టంగా చెప్పారు. పురుషునితో ఆమెకు గల సామాజిక ఒప్పందం ప్రకారం ఆమె ఇంటి పనులకి పరిమితం కావాలి. పురుషుడు బయటి బాధ్యతలు చూసుకుంటూ ఉండాలి. ఇలా ఇంటి ఇంతిగా ఆమె అతడిని సంతృప్తిపరచడంలో విఫలమైన వెంటనే ఆమె పోషణ బాధ్యత నుంచి అతడు తప్పుకోవచ్చని, అక్కడితో భార్య భర్తల మధ్య సామాజిక కాంట్రాక్టు ముగిసిపోతుందని భగవత్ అభిప్రాయపడ్డారు. ఆడవారిపై లైంగిక అత్యాచారాలు దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో అరుదుగాను, పట్టణ ప్రాంతాలలో తరచుగానూ సంభవిస్తున్నాయని ఆయన అంతకు ముందు అన్నారు. అంటే సంప్రదాయ సమాజం గట్టిగా వేళ్లూనుకుని ఉన్న గ్రామాల్లోనే మహిళ సురక్షితంగా బతుకుతున్నదని, ఆధునిక పురోగామి పట్టణ సమాజంలోనే ఆమెకు భద్రత కరువైందని ఆయన నొక్కి వక్కాణించారన్నమాట. పురాతన హిందూ సమాజం ఈ విలువలనే ఇప్పటికీ పాటిస్తున్నది. హిందూ వివాహచట్టంలోని 9వ సెక్షన్ ఈ పునాదుల పైనే నిర్మితమైంది. భార్య, భర్త విడిపోయిన తర్వాత ఒకరిపై ఒకరు దాంపత్య హక్కుల పునరుద్ధరణను కోరుతూ కోర్టుకు వెళ్లే అవకాశాన్ని హిందూ వివాహ చట్టంలోని 9వ సెక్షన్ ఉభయులకూ కల్పిస్తున్నది. ఆయా పరిస్థితులను పరిశీలించి కోర్టు ఆ హక్కును పునరుద్ధరించవచ్చునని పేర్కొంటున్నది. వైవాహిక అక్రమ వర్తనకు పాల్పడి భాగస్వామికి దూరంగా బతుకుతుంటే అటువంటి భార్య లేదా భర్తపై తనకుగల లైంగికత సహా సంపూర్ణ దాంపత్య హక్కును తిరిగి కల్పించాలని కోరుతూ జిల్లా కోర్టుకు వెళ్లే హక్కును 9వ సెక్షన్ కల్పిస్తున్నది. ఇది నిజానికి భార్యా భర్తా సమానులన్న అభిప్రాయం నుంచి ఉత్పన్నమైనది. కానీ వాస్తవంలో ఇప్పటికీ భర్తది పైచేయి, భార్యది కింది చేయిగానే ఉన్నది. భర్తతో బాటు అతడి తల్లి, తండ్రి, సోదరులు, ఆడపడుచులు కూడా ఆమెపై పెత్తనాన్ని, హింసాయుతమైన అణచివేతను అమలు చేస్తున్నారు. అందుచేత భార్య తనకు దూరమైన తన భర్తను తిరిగి తన దగ్గరకు చేర్చుకొనేలా దాంపత్య హక్కు పునరుద్ధరణను అర్థించడానికి, అదే పనిని భర్త స్థానంలోని వ్యక్తి చేయడానికి చాలా తేడా ఉంది. రాజ్యాంగం హామీ ఇస్తున్న వ్యక్తిగత, జీవన స్వేచ్ఛలు తిరుగులేనివి కావని, విడాకులు తీసుకోనందున ఆమెపై తన మాజీ భర్తకు ఇంకా హక్కు ఉంటుందని అలహాబాద్ తీర్పు స్పష్టం చేసింది. మహిళ తాను కోరుకొన్నట్టు వేరొకరితో ఉండాలీ అనుకొంటే భర్త నుంచి విడాకులు తీసుకోవాలని ఆ మహిళకు దిక్కు చూపింది. హిందూ వివాహ చట్టం 9వ సెక్షన్ మహిళకు శాపం వంటిదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎ.చౌదరి 1983 జూలైలో చలన చిత్ర నటి సరిత, వెంకటసుబ్బయ్య కేసులో తీర్పు ఇచ్చారు. ఈ సెక్షన్‌ను రద్దు చేస్తూ, ఇది జంటల వ్యక్తిగత గోప్యత హక్కును కాలరాస్తున్నదని, వివాహ బంధాన్ని కాపాడే నెపంతో పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నదని జస్టిస్ చౌదరి తన తీర్పులో స్పష్టం చేశారు. అయితే జస్టిస్ చౌదరి విప్లవాత్మక తీర్పును సుప్రీంకోర్టు ఆ తర్వాత రద్దు చేసింది. అప్పటి నుంచి వివిధ కోర్టులు వివాహిత మహిళలకు విషం వంటి ఈ 9వ సెక్షన్‌ను ఆమె చేత బలవంతంగా తాగిస్తున్నాయి. పెళ్లి అనే వ్యవస్థను కాపాడాలని, భార్యాభర్తలు ఆ బంధానికి జీవిత కాలమంతా కట్టుబడి ఉండాలని 9వ సెక్షన్ కోరుతున్నది. కాని మహిళ అక్షరాస్యతలోనే కాదు విద్యాబుద్ధులు, ఆధునిక నిపుణతలలోనూ పురుషునితో సమానమైన స్థాయికి చేరుకొంటున్న వర్తమానంలో ఇష్టంలేని మగవానితో కలిసి కాపురం చేయవలసిన అగత్యాన్ని ఆమె ధైర్యంగా ఎదిరిస్తోంది. అసలు పెళ్లినే కాదని ఇష్టపూర్వక సహజీవనాన్ని సాగించే జంటల సంఖ్య పెరుగుతున్నది. చదువుకున్న, స్వతంత్ర వ్యక్తిత్వమూ చైతన్యమూ గల పలువురు స్త్రీలు సంప్రదాయ వివాహ వ్యవస్థను తృణీకరిస్తున్నారు. ఒంటరి జీవనాన్ని కోరుకొనే మహిళలు ఎక్కువవుతున్నారు. వివాహేతర సహజీవన బంధం అక్రమమైనది, న్యాయవిరుద్ధమైనది కాదని కూడా సుప్రీంకోర్టు నిర్ధారించింది. సహజీవన జంటలకు పుట్టే పిల్లలకు ఆస్తి హక్కు

# చైనా వింత పోకడ!



భారత చైనాల మధ్య సంబంధాలు మెరుగుపడే అవకాశం కనబడుతున్నప్పుడల్లా ఏదో ఒక పేచీకి దిగటం చైనాకు అలవాటైపోయింది. ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన యువతి ప్రేమా వాంగ్జోమ్ థోంగ్డాక్‌ను షాంఘై విమానాశ్రయంలో 18 గంటల పాటు నిర్బంధించిన వైనం ఇటువంటిదే. భారతీయ కాన్సులేట్ అధికారి జోక్యం చేసుకోబట్టి ఆమె విడుదలయ్యారు. లేకుంటే మరెంతసేపు వేధించేవారో తెలియదు. ఇది యథా లాపంగా జరిగిన ఉదంతం కాదు. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో ఉద్దేశపూర్వకంగా దశాబ్దాలుగా ఇలా చేస్తోంది. ఆమె ఉద్యోగరీత్యా బ్రిటన్‌లో స్థిరపడిన భారతీయ వనిత. సెలవుల్లో గడపటానికి జపాన్ వెళ్తూ విమానం మారటానికి షాంఘైలో దిగాల్సి వచ్చింది. మరో మూడు గంటల్లో జపాన్ విమానం ఎక్కాల్సి ఉండగా చైనా అధికారులు తమ వింత ప్రవర్తనతో ఆమెను ఇబ్బంది పెట్టారు. ఆమె దగ్గర చట్టబద్ధమైన వీసా ఉంది. భారత పాస్‌పోర్ట్ ఉంది. కానీ స్వస్థలం అరుణాచల్ అనేసరికి చైనా అధికారులకు చిర్రెత్తుకొచ్చినట్టుంది. జపాన్ వెళ్లటానికి చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్ విమానం టిక్కెట్ కొంటేనే పాస్‌పోర్టు వెనక్కిస్తామని షరతు పెట్టారు. అరుణాచల్ తమ భూభాగంలోనిదని వితండవాదనకు దిగటం చైనాకు ఎప్పటి నుంచో అలవాటు. అది దక్షిణ టిబెట్ అనీ, దాని పేరు జంగ్నాన్ అనీ చెప్పుకోవటం, దాన్ని 'వివాదాస్పద ప్రాంతం'గా అభివర్ణించటం, తరచుగా అరుణాచల్ పరిధిలోని గ్రామాల పేర్లు మార్చి, మాండరిన్ భాషలో ఏదో ఒక పేరు పెట్టుకుని మురియటం కూడా పాత కథే. ఇలా వివాదానికి దిగిన ప్రతిసారీ మన దేశం కూడా అరుణాచల్ భారత్‌లో అంతర్భాగమని చెప్పక తప్పడం లేదు. అరుణాచల్ ఒక్కటే కాదు... ఇరు దేశాల సరిహద్దుల్లో పలు ప్రాంతాలు తన ఖాతాలో వేసుకోవటం చైనా తరచూ చేసే పని. ఇరుగు పొరుగుతో సఖ్యతతో మెలగటం, ఇచ్చిపుచ్చుకోవటం వంటి సంస్కృతి చైనాకు అలవడలేదు. బలహీనంగా ఉన్న దేశాలను రుణ ఊబిలోకి లాగటం, తనపై ఆధారపడక తప్పని స్థితి కల్పించటం చైనా తీరుకు నిదర్శనం. చివరకు ఆ దేశాలు సంక్షోభాల్లో చిక్కుకుని విలవిల్లాడటం దాని పుణ్యమే. ఇందుకు మన ఇరుగుపొరుగునున్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వగైరాలు ఉదాహరణ. చాన్నాళ్ల తర్వాత ఇటీవలే చైనా తీరుతెన్నులు మారిన జాడలు కనబడ్డాయి. ఏడేళ్ల తర్వాత తొలిసారిగా మొన్న సెప్టెంబర్ మొదటివారంలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశాన్ని సందర్శించారు. అంతకుముందు నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇరు దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వస్థితికి తీసుకెళ్లాలన్న ఆకాంక్షను వారిద్దరూ వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్యా విమాన రాకపోకలు ప్రారంభమై నెల్లాళ్లు కూడా కాలేదు. ఇందువల్ల టూరిజం, వ్యాపారం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగవుతాయని చైనా కూడా భావిస్తోంది. కానీ అంతా బాగుందనుకుంటున్న తరుణంలో అందుకు భిన్నమైన ప్రవర్తన తో దిగ్భ్రాంతిపరచటం దానికే సాధ్యం. ఇలా మైత్రి ఒకడుగు ముందుకు... రెండడుగులు వెనక్కి అన్నట్టు ఊగిసలాట ధోరణిలో ఉండిపోవటానికి చైనా తీరే ప్రధాన కారణం. ఆమెను ఒత్తిడి చేయటం, నిర్బంధించటం, వేధించటం వంటివి లేనేలేవని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ బుకాయిస్తున్నారు. మరి భారత పాస్‌పోర్టు ఉన్న యువతిని 18 గంటల పాటు కదలనివ్వక పోవటాన్ని ఏమంటారో ఆమె చెప్పాలి. ఇది జరిగి అయిదారు రోజులు గడుస్తున్నా ఈ ఉదంతంలో తమ అధికారుల తీరు గురించి సరైన సంజాయిషీ ఇవ్వటంలో చైనా విదేశాంగ శాఖ విఫలమైంది. తమ దేశంలో విమానం మారదల్చుకుంటే 24 గంటల లోపు వీసా అవసరమే లేదన్న స్వీయ నిబంధనను సైతం చైనా ఉల్లంఘించింది. దీంతో పాటు అంతర్జాతీయ పౌర విమానయాన నిబంధనల్ని సైతం బేఖాతరు చేసింది. ఇలాంటి ఉదంతాల వల్ల తన విశ్వసనీయత దెబ్బ తినటం మినహా మరే ప్రయోజనమూ లేదని ఇప్పటికైనా చైనా గ్రహించాలి. హుందాగా ప్రవర్తించటం నేర్చుకోవాలి.

# గురు పాలకుడు.. శిష్య పాలకుడు



హైదరాబాద్ జీవన రుచికి అలవాటుపడ్డవారు హైదరాబాద్‌ను వదులుకోరు. దీని మహత్తు అది. పదేండ్ల ఉమ్మడి రాజధాని అయినా రేవంత్ ఓటుకు నోటు వ్యవహారంతో బాబు రాత్రికి రాత్రే విజయవాడకు మకాం మార్చారు. అదే రేవంత్‌రెడ్డి వల్ల ఇప్పుడు హైదరాబాద్‌పై పరోక్షంగా బాబు తన అధికారాన్ని చెలాయిస్తున్నారు. టీడీపీ నాయకులు రేవంత్‌లో చంద్రబాబును చూసుకుంటున్నారు. అసలు కాంగ్రెస్ నాయకులకు ఇది నచ్చినా, నచ్చకపోయినా మౌనంగా ఉండక తప్పని పరిస్థితి. రోజురోజుకు రేవంత్, టీడీపీ బంధం బలపడుతున్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది బహిర్గతమైంది. కమ్మ సంఘాలు బహిరంగంగా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయి. ఆంధ్రలో కాంగ్రెస్‌కు డిపాజిట్ దక్కనివ్వకుండా కృషిచేస్తున్న వీళ్లు తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ వెన్నంటే నిలిచారు. జూబ్లీహిల్స్ ఫలితం వచ్చాక గాంధీభవన్‌లో కాంగ్రెస్ జెండాల కన్నా టీడీపీ జెండాలే ఎక్కువగా రెపరెపలాడాయి. సాధారణంగా కమ్మ సంఘాల సమావేశంలో ఎన్నికల్లో ఏ పార్టీ అయినా కమ్మ అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిస్తారు. కానీ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రత్యర్థిగా కమ్మ అభ్యర్థే రంగంలో నిలిచినా ఆ సంఘాలు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయి. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేశాయి. కూటమి భాగస్వామిగా ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి టీడీపీ మద్దతు ఇవ్వాలి. కానీ, ఏకంగా టీడీపీ నాయకులు కాంగ్రెస్ కోసం పనిచేసినా బీజేపీ అభ్యంతరం చెప్పలేదు. కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి శత్రువు బీఆర్ఎస్ అనే భావనతో ఉన్న బీజేపీ మౌనంగానే ఉన్నది. కేంద్రంలోని తమ కూటమి ప్రభుత్వంలో ఉన్న టీడీపీ తమ పార్టీ జెండాలతోనే గాంధీభవన్‌లో విజయోత్సవాలు జరుపుకున్నా టీడీపీ–బీజేపీ ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కాంగ్రెస్ బలహీనపడితే అది బీఆర్ఎస్‌కు లాభం. అది బీజేపీకి ఇష్టం లేదు. కాంగ్రెస్ లాభం పొందినా పరవాలేదు కానీ బీఆర్ఎస్‌కు నష్టం జరగాలనేది బీజేపీ వ్యూహం. రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా కాంగ్రెస్ సీనియర్లు అతన్ని ఔట్ సైడర్‌గానే చూస్తున్నారు. అదే సమయంలో టీడీపీ నాయకులు రేవంత్‌రెడ్డిని టీటీడీపీ సీఎంగా చూస్తున్నారు. ఒకవైపు బీజేపీ కూటమి ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామిగా ఉంటూనే తెలంగాణ వరకు మాత్రం చంద్రబాబు కాంగ్రెస్ సీఎంకు అండగా ఉన్నారు. చంద్రబాబు, రేవంత్‌లు గురుపాలకుడు, శిష్య పాలకుడుగా వెలిగిపోతున్నారు. కాంగ్రెస్ వ్యతిరేకతే తమ పార్టీ సిద్ధాంతమని టీడీపీ ఆవిర్భావంలోనే ఎన్టీఆర్ ప్రకటించారు. ఆ తర్వాత బాబు కూడా అదే తమ సిద్ధాంతమని చెప్పుకొచ్చారు. కానీ, ఒక వైపు బీజేపీతో కలిసి కేంద్రంలోనూ, ఏపీలోనూ ప్రభుత్వాల్లో భాగస్వామిగా ఉంటూ మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్‌తో చెట్టాపట్టాలు వేసుకొని ఎన్నికల్లో పనిచేస్తున్నారు. టీడీపీకి అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావించే మీడియా, ఇప్పుడు దాదాపు అదేస్థాయిలో కాంగ్రెస్ సీఎంకు అండగా నిలుస్తున్నది. కాంగ్రెస్ సీఎంకు పూర్తి అధికారాలివ్వాలని కాంగ్రెస్ హై కమాండ్‌ను టీడీపీ మీడియా నిలదీస్తున్నది. రూ.1000 కోట్లు ఖర్చుచేసి చెమటోడ్చి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని, సంపూర్ణ అధికారం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ హైకమాండ్‌ను ప్రశ్నిస్తున్నది. ఓటుకు నోటు కేసులో పట్టుపడినప్పుడు టీడీపీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్ తనకు అండగా నిలిచిన మీడియా సంస్థల పేర్లు కూడా చెప్పారు. ఆ వీడియో ఇంకా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. ఆ తర్వాత రేవంత్ టీడీపీని వీడి కాంగ్రెస్ సీఎం అయ్యారు. అయినా, ఆ మీడియా మాత్రం రేవంత్ చెప్పినట్టు కాంగ్రెస్, రేవంత్‌కు అండగా నిలుస్తూనే ఉన్నది. ఈ వ్యవహారాన్ని బట్టే తెలంగాణలో కాంగ్రెస్–టీడీపీ అనుబంధాన్ని అర్థం చేసుకోవచ్చు. రేవంత్ సొంత రాజకీయాలు నడుపుతూ టీడీపీ, కాంగ్రెస్ అనుబంధాన్ని బలంగా పెనవేస్తున్నా ఏం చేయాలో తెలియనిస్థితి కాంగ్రెస్ సీనియర్లది. రేవంత్ అధికారంలోకి రాగానే తన టీడీపీ బృందానికి మంత్రివర్గంలో, ప్రభుత్వ సలహా దారుగా, నామినేటెడ్ పోస్టలలో, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో చోటు కల్పించారు. ఆ తర్వాత హై కమాండ్ ఈ స్పీడ్‌కు బ్రేక్ వేసింది. అయినా, రేవంత్ మాత్రం మొదటినుంచీ కాంగ్రెస్ విధానం అని కాకుండా టీడీపీతో తన సొంత అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయానికి టీడీపీ మద్దతు దోహదం చేసింది. కాబట్టి హైకమాండ్ ఈ బంధాన్ని పట్టించుకోలేదు. కాంగ్రెస్ వ్యతిరేకతే మా మీడియా పాలసీ అని ఏకంగా కోర్టుకు అఫిడవిట్ ఇచ్చిన టీడీపీ మీడియాతో కాంగ్రెస్ సీఎం అనుబంధం కాంగ్రెస్ సీనియర్లకు కంటగింపుగా ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితి. కాంగ్రెస్ పార్టీది ఒకదారి, కాంగ్రెస్ సీఎంది సొంత దారి అన్నట్టుగా ఉన్నది. దేశంలో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే కర్ణాటక, తెలంగాణనే చెప్పుకోదగ్గ పెద్ద రాష్ట్రాలు. కర్ణాటక కాంగ్రెస్‌లో రెండు ప్రధాన గ్రూపుల మధ్య పార్టీ భవిష్యత్తు డోలాయమానంలో పడిపోగా, మిగిలిన ఒక్క తెలంగాణ విషయంలో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కాంగ్రెస్ హై కమాండ్ ఉన్నది. ఈ కాంగ్రెస్ డోలాయమాన స్థితి తెలంగాణలో రేవంత్‌కు కలిసి వస్తున్నది. తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ అనుబంధం ఇలాగే కొనసాగుతుందా? ఎన్నికలకు ఇంకా మూడేండ్ల కాలం ఉన్నది. రాజకీయాల్లో మూడేండ్లు అంటే ఎక్కువ వ్యవధే. అంటే, ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేం.

# ప్రజాస్వామ్యం ముసుగులో ప్లూటోక్రసీ.. పెరుగుతున్న అసమానతల భారతం..



మన పాలకులు చేపట్టిన నయా ఉదారవాద విధానాల వలన డెమోక్రసీ స్థానంలో ప్లూటో క్రసీ (సంపన్నుల నియంత్రణలోని ప్రజాస్వామ్యం) వచ్చేసింది. ఆదాయ అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ విషయాన్ని అనేక నివేదికలు తెలియజేస్తున్నా పాలకులు పట్టించుకోలేని స్థితిలో ఉన్నారు.. ఎందుకంటే ప్రభుత్వాలు ప్లూటోక్రాట్స్ చేతుల్లో ఉన్నాయి. దేశంలో డెమోక్రసీని నడిపిస్తున్నది ప్లూటోక్రసీ అందువలన ప్రజలకు ఉచితాలే గతిగా మిగిలాయి..

### ఇలా చేయనంత వరకు.. రవి పోతే రమేష్ వస్తాడు కానీ పైరసీ ఆగదు!

ఈ ఉచితాలను ప్రకటించి ఎన్నిసార్లు అయినా మన పాలకులు ముఖ్యమంత్రులు అవుతున్నారు. అతి పేదరికంలో ఉన్న బిహార్ రాష్ట్రంలో కూడా 25 రకాల ఉచితాలను ప్రకటించి పదోసారి ముఖ్యమంత్రిగా అయ్యారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని సాంఘిక సంక్షేమ పథకాలపై చేసే వ్యయం స్థూల జాతీయ ఉత్పత్తులలో కేవలం 1.5% మాత్రమే.. ఫలితంగా మానవాభివృద్ధి మన దేశం 132వ స్థానంలో ప్రపంచ దేశాల్లో ఉన్నది.

సత్యశోధన యోధుడు పూలే.. సమానత్వ సమాజం కోసం శాశ్వత దీపం

### సంపన్నుల ప్రజాస్వామ్యం...

అదే సమయంలో ప్లూటో క్రాట్స్‌కి (సంపన్నులకు) ఇచ్చిన పన్ను రాయితీలు ఎన్డీఏ-1 హయాంలో 4.3 లక్షల కోట్ల రూపాయలు.. 2019లో కార్పొరేట్ టాక్స్ తగ్గించినందు వలన 2019 - 2021 మధ్యకాలంలో 1.85 లక్షల కోట్లు ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయాలు తగ్గిపోయాయి. ప్లూటోక్రసీ వైపుగా భారత్ అంటే ఇదే మరి. ప్లూటోక్రసీ అనేది ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంపన్నులచే నియం త్రించబడే ప్రభుత్వ పాలన. ఈ విధానం బహిరంగంగా లేదా పరిస్థితుల ద్వారా సంపన్నులచే మాత్రమే పరిపాలించడానికి అనుమతిస్తుంది. ప్లూటోక్రసీ పేరులో రెండు పదాలు ఉన్నాయి ప్లూటోస్, క్రాతోస్.. అంటే ధనవంతులు, అధికారం లేదా పరిపాలన అనే భావన ఇది. ప్లూటోక్రసీలో సంపన్నులు ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పాలించడం ద్వారా ఆదాయం సంపన్నుల చేతుల్లోకి పోయే విధంగా పాలన వ్యవస్థ ఉంటుంది. అందువలన ఆదాయ అసమానతలు విపరీతంగా దేశంలో పెరిగిపోతాయి.

### గవర్నర్ అధికారాలపై.. మా జోక్యం ఉండదు!

### ఒక్క శాతం కుబేరులు.. 40 శాతం సంపద

మన దేశంలోని 40 శాతం సంపద జనాభాలో ఒక్క శాతం మాత్రమే ఉన్న కుబేరుల దగ్గర ఉన్నది. గత 25 సంవత్సరాలలో సృష్టించిన దేశ సంపద 62 శాతం సంపాదన వీరు స్వాధీనం చేసుకున్నారని తాజా నివేదిక తెలియజేస్తుంది. దక్షిణాఫ్రికా రాజధాని జోహన్స్‌బర్గ్‌లో ఇటీవలే నిర్వహించిన జి-20 శిఖరాగ్ర సమావేశం సంద ర్భంగా ఈ నివేదికను రూపొందించారు. గత 25 సంవత్సరాలలో అట్టడుగునున్న 50% జనాభా సంపదతో పోలిస్తే ఒక్క శాతం ఉన్న కుబేరుల సంపద 2655 రెట్లు పెరిగిందని ఈ నివేదిక ప్రకటించింది. దేశంలో 25 సంవత్సరాల క్రితం 9 మంది బిలియనర్లు ఉండగా ప్రస్తుతం 350కి పెరిగారు. ఈ ధోరణి ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని నిపుణులు ప్రకటించారు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలను వాటికి మూలమైన కారణాలను వీరి నివేదిక విశ్లేషించింది.

### రూపాయి ఎందుకు బలహీనపడుతోంది?

### అంతర్జాతీయంగా డాలర్ సంబంధంలో పూర్తి విశ్లేషణ..

### ప్రజలకు ఉచితాలే గతి..

ఈ నేపథ్యంలో మన దేశంలో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న తలసరి ఆదాయ లెక్కలు వాస్తవంగా లేవని తెలుస్తోంది. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం ప్రపంచ మానవాభివృద్ధిలో 193 దేశాలలో 130వ దేశంగా, ఆకలి సూచికలలో 131వ దేశంగా అట్టడుగున ఉన్నది. ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల 2000 - 2024 మధ్య ధన వంతుల ఆదాయం సగటున 1,91,000 డాలర్లు పెరిగింది. ఇదే సమయంలో పేదల ఆదాయం మాత్రం గణనీయంగా తగ్గింది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ప్రజల జీవన విధానం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. జాతీయ ఆదాయంలో పెట్టుబడి శ్రామిక వాటా నిష్పత్తిలో వ్యత్యాసం వచ్చిందని 1980లో 75% ఉన్న శ్రామిక వాటా 2024 నాటికి 29 శాతాన్ని పడిపోయిందని తేల్చారు. దీనివల్ల అత్యధిక ప్రజల ఆదాయం తగ్గిపోయి వారి కొనుగోలు శక్తిని తగ్గించింది. దీంతో ప్రజలకు ఉచితాలే గతి అయినాయి.

### అన్ని రాయితీలు గుత్త కంపెనీలకే..

ఈ స్థితికి కారణం గుత్తాధిపత్య కార్పొరేట్ కంపెనీలు.. ఈ కంపెనీలు వస్తు ఉత్పత్తి తయారీ రంగం నుండి తప్పుకొని సేవా రంగం రియల్ ఎస్టేట్ హోటల్ రిటైల్ రంగం లాంటి కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. అందువలన శ్రామికుల ఉత్పాదకత గాని ఉద్యోగిత కానీ పెరగలేదు. ఈ కంపెనీలు జాతీయ ప్రభుత్వాల మీద వివిధ రూపాల్లో ఒత్తిళ్లు తెచ్చి అనేక రాయితీలు పొందుతున్నాయి. సుంకాల చట్టాలను పరిశీలించడం ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా కొనుగోలు చేయడం, సహజ వనరులను కొల్లగొట్టడం ఈ కాలంలో పెరిగింది. కొత్త సాంకేతికను ఉపయోగించుకొని నైపుణ్యం కలిగిన కార్మికుల బేరసారాల శక్తిని తగ్గించి వేసి వారి వేతనాలు తగ్గించడం లేదా పంచకపోవడం జరుగుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని నివేదిక హెచ్చరించింది.

### ప్రభుత్వ జోక్యం తగ్గాకే అసమానతలు..

ప్రభుత్వ జోక్యం లేకుండా మార్కెట్‌కి అన్నీ వదిలేస్తే ఆర్థిక అభివృద్ధి పరుగులు పెడుతుందనే భావన ఎంతో తప్పు.. అనేక దేశాల్లో పరిణామాలను చూస్తే అర్థమవుతుంది. అసలు ప్రభుత్వం జోక్యం తగ్గిన తర్వాతే అసమానతలు ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోయాయి. మనదేశంలో ముఖ్యం గా 1990 నుంచి ఇంకా స్పష్టంగా ఈ పరిణామాలు కన బడుతున్నాయి. సంపద అధికంగా ఉన్న వర్గాలు తమ దగ్గర ఉన్న డబ్బును పెట్టుబడులు పెట్టకుండా కూడా సమాజానికి హాని కలిగిస్తారు. సహజ వనరులపై గుత్తాధిపత్యం సాధించి లాభాలను కొల్లగొట్టాలని చూస్తారు. గనులు, చమురు సహజవాయువు వనరులపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా చూసి లాభాలను అధికంగా చేసుకుంటారు. ఈ విధంగా నిరంతరం ఆదాయ అసమానతలు పెరగడం వలన ఆర్థిక మాంద్యం ఏర్పడి ప్రజాస్వామ్యం మనుగడ కష్టమవుతుంది.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి.

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య.



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 28 :** పులివెందుల అర్బన్ నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యర్రంరెడ్డిపల్లె లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైడే పాటించే విధానం గురించి తెలియజేస్తూ మన ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెట్టును. దోమ గుడ్డు నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారకముందే నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టవలెను. బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చును. ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు. ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి ఆశా నాగేశ్వరీ పాల్గొన్నారు.

# వరదయ్యపాలెం మండల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి... కూరపాటి శంకర్ రెడ్డి..

## వరదయ్యపాలెం ప్రజాధర్బార్ కి విశేష స్పందన...



వరదయ్యపాలెం **కదిలించే వార్త/ నవంబర్ 28 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆదేశాల ప్రకారం సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ ఈ రోజు వరదయ్యపాలెంలో ని ప్యాలెస్ లో టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ప్రజా దర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలను తీసుకుని సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. వరదయ్యపాలెంలో జరిగిన ప్రజా దర్బార్ లో సుమారు 200 వరకు అర్జీలు అందాయి. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, రెవిన్యూ, హౌసింగ్ అసలు పై అర్జీలు సమర్పించారు. మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కారం చేస్తా... టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల ప్రకారం వరదయ్యపాలెం లో నిర్వహించిన ప్రజాధర్బార్ లో ప్రజల అర్జీల రూపంలో తెలిపిన సమస్యలను పరిష్కారం చేస్తానని అదేవిధంగా మండలంలో ప్రధానంగా వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మాయంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అదేవిదంగా వరదయ్యపాలెం టౌన్ లో డ్రైనేజీ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టి కి వచ్చింది ఇవి ఏకాక మండలంలోని ప్రధాన సమస్యలు తమ దృష్టికి వచ్చాయి వాటిని కూడా లోని పరిష్కరిస్తా.

# ల్యాబ్ టెక్నీషియన్స్ కి ఉచితంగా యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు



ధర్మవరం **కదిలించే వార్త/ నవంబర్ 28 :** ధర్మవరం ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ ఓనర్స్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగినది.. అసోసియేషన్ సభ్యులు ఎన్నుకోవడం జరిగినది... ఈ అసోసియేషన్ తరుపున ల్యాబ్ టెక్నీషియన్స్ కి ఎక్కడ లేని విధంగా ఉచితంగా యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయడం జరిగినది. ఈ పాలసీ విధానం ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబానికి 15 లక్షల రూపాయలు వచ్చేవిధంగా ఉచితంగా అసోసియేషన్ తరుపున పాలసీ చేయడం జరిగినది.. అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ దినేష్ బాబు జనరల్ సెక్రటరీ ప్రకాష్ ట్రీషర్ రవి వైస్ ప్రెసిడెంట్:నారాయణస్వామి సెక్రటరీ హరి. గంగా భవాని జాయింట్ సెక్రటరీ నవీన్ , కిషోర్ మరియు మెంబెర్స్ నీ ఎన్నుకోవడం జరిగినది.

# విద్యార్థిని లకు పర్యవేక్షణ కరువైన కాజీపేట మోడల్ స్కూల్...

### ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య. కడప నగర అధ్యక్షుడు గురు మోహన్...




కడప **కదిలించే వార్త/ నవంబర్ 28 :** కాజీపేట మండలం ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న అనేక అంశాలపై సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపల్. వార్డెన్. అధ్యాపకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డీఈవో శంషుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య. గురు మోహన్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ ఖాజీపేట కడప జిల్లా నందు చదువుతున్న బాలికలకు హాస్టల్ లో వుంటూ అక్కడ చదువు కుంటున్న బాలికలకు చదువు సెప్పే టీచర్ ఒకరు లవ్ పేరు తో లవ్ లెటర్స్ రాస్తూ హాస్టల్ లో మైబైల్ తో రోజూ మాటాడుతు అసభ్యము గా ప్రవర్తించడం పై ఈ రోజు దిన పత్రికల లో వచ్చిన వార్త లపై విచారణ చేసి విధులలో నిర్లక్ష్యం గా



వ్యవహరించిన ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, సదరు టీచర్ పై పోక్సో కేసు నమోదు చేయాలని, హాస్టల్ వార్డెన్ ని విధుల నుండి తపించాలని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాము. బాలికల కు హాస్టల్ లో భద్రత కరువైనదని, హాస్టల్స్ లోకి మొబైల్ ఫోన్స్ ని ఎలా అనుమతిస్తారని మీకు తెలియాచేస్తున్నాం. స్కూల్స్ లో కనీసం బాలికల పిర్యాదు పెట్టె ఉందో లేదో కూడా తెలియడం లేదని విచారణ చేయాలాని కోరుచున్నాము. సదరు టీచర్ అమ్మాయిలకు రాత్రి పూట ఫోన్ లు చేసి మాటాడుతుంటే వార్డెన్ ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నారని వారి మీద వెంటనే కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు రాఘవ. కిరణ్. ప్రమోద్. రవి తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే.

### మహిళల విద్య కోసం పాటుపడిన మహానుభావుడు...
### పూలే అడుగుజాడల్లో అందరం నడుద్దాం...
### జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి,ఇన్చార్జి మేయర్ ముంతాజ్ బేగం..





కడప **కదిలించే వార్త/ నవంబర్ 28 :** అందరికీ ఆదర్శప్రాయుడు మహత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని బీసీ నగర అధ్యక్షుడు గంగరాజు ఆధ్వర్యంలో కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి,ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం నువ్వు హాజరై మాట్లాడుతూ జ్యోరావు పూలే అప్పటి హిందూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతే ఆయన లక్ష్యంగా నిస్వార్థ జీవితాన్ని గడించారన్నారు. భారత స్వాతంత్ర్యానికి వందేళ్లకు మునుపే జన్మించిన పూలే సమాజంలో మహాత్మునిగా గుర్తింపు పొందరన్నారు. జ్యోతిరావు పూలే రైతుబాంధవుడు, బహుజన సామాజిక విప్లవోద్యమ పితామహుడని ఆయన మానవ జాతి వున్నంతవరకు ఆదర్శమూర్తిగా ఆయన పేరు నిలిచిపోతుందన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ ఆయన వేసిన బాటలో మనమందరం పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసి సభ్యులు యానాదయ్య,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుప్పల శివ యాదవ్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి జెప్రుల్లా, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, అజ్మతుల్లా, శ్రీరంజన్ రెడ్డి, మల్లికార్జున, ఆర్ వి రమణ,ఈస్ట్ ఫోన్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వెస్ట్ జోన్ మండల అధ్యక్షులు నాగమల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తా, జిల్లా కార్యదర్శులు రమేష్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచుపాటి బాబు, వైయస్సార్టీయుసి నగర అధ్యక్షుడు నాగరాజు, మేధావులు విభాగం నగర అధ్యక్షుడు డాక్టర్ అజ్గార్ అలీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, జిల్లా వాలంటీర్స్ విభాగం ఉపాధ్యక్షులు రిజ్వాన్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు బాదుల్లా, పెద్దన్న, జమాల్ వలి, కలాం,డాక్టర్ మురారి, రామచంద్రయ్య, అక్బర్ అలీ, కులాయప్ప, సలీం సాహెబ్, ఇబ్రహీం మియా, మహిళా నాయకులు ఉమామహేశ్వరి, తులసమ్మ, పద్మ, మల్లేశ్వరి, శ్రీదేవి, శివమ్మ, మోక్షారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు 14 ఆవిర్భావ దినోత్సవం

## ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్



కడప **కదిలించే వార్త/ నవంబర్ 28 :** ఏపీ రాష్ట్ర మాల మహానాడు 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప ఎస్సీ హాస్టల్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు చెంచుల దేవిడ్ సత్య రాజు శాలువా కప్పి పూలదండతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గతంలో కడప జిల్లా యూత్ అధ్యక్షులుగా పనిచేస్తున్నటువంటి జాకట దినేష్ ని రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. జమ్మలమడుగు తాలూకా యూత్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్నటువంటి జాకట దీపక్ ని కడప జిల్లా యూత్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నూతనంగా కడప తాలూకా యూత్ విభాగం వైస్ ప్రెసిడెంట్ గా అక్కిదాసరి శ్యామ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, మానవ గౌరవం, సామాజిక న్యాయం కల్పించేందుకు రూపొందించబడిందని పేర్కొన్నారు. బలహీన వర్గాలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని వివరించారు. అదే విదంగా అంటరానితనం, ఇంకా ఎక్కడైనా అన్యాయం, వివక్ష కనిపించినప్పుడు దానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడాలని, ఎస్సీ సమాజం ఎప్పటికీ భయపడకుండా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదే విదంగా సామాజిక పురోగతి కోసం విద్య, ఉద్యోగాలు, నైపుణ్య అభివృద్ధి, స్వీయాభివృద్ధి అత్యంత కీలకమంటూ, సమాజంలో ఉన్న ప్రతీ యువకుడు తమలో ఉన్న ప్రతిభను బయటకు తీయాలని ఆయన సూచించారు. అదే విదంగా ప్రతి ఒక్కరూ ఓటును విలువగా గుర్తించి, సమాజ అభివృద్ధికి తోడ్పడే నాయకులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కు అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు స్వయం భవిష్యత్తును నిర్ణయించే శక్తి అని పేర్కొన్నారు. నేటి యువత సమాజ దిశను మార్చగల శక్తివంతమైన వర్గమని, యువకులు నైతికత, సేవాభావం, క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. ఎస్సీ యువత విద్య, టెక్నాలజీ, ఉద్యోగాల్లో ముందంజలో ఉండాలని తెలిపారు. విద్య ద్వారా మాత్రమే కుటుంబం, సమాజం, భవిష్యత్తు మారుతుందని పేర్కొంటూ, ప్రతి ఎస్సి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని వాటి కోసం కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలూకా యూత్ అధ్యక్షులు ఎన్స్లేష్, శేఖర్, రాజు, మాల మహానాడు నాయకులు, యువత, విద్యార్థులు, స్థానిక సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకి వైసిపి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన నివాళులు

సింహాద్రిపురం **కదిలించే వార్త/ నవంబర్ 28 :** మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు పూలే చిత్రపటానికి వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ తదితర వైసిపి నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించార. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజ అభ్యున్నతికి చేసిన అద్భుత సేవలను కొనియాడారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్య, హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్య ద్వారా అసమానతలను నిర్మూలించాలన్న పూలే మహోన్నత ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, కోడిగుడ్ల సంపత్, చంద్రమౌళి, వెంగళ రాయుడు, కనక శ్రీరాములు, కోళ్ల భాస్కర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లూరులో రైతన్నా మీకోసం. కార్యక్రమం



వేముల **కదిలించే వార్త/ నవంబర్ 28 :** వేముల మండలం పెండ్లూరు గ్రామంలో వేముల మండల స్పెషల్ ఆఫీసర్ ఏ రామ శివ దీక్షిత్ ఎమ్ ఎస్ ఓ పెండ్లూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ప్రభుత్వ పథకాల గురించి, ఫార్మర్స్ యాప్ లాభాల గురించి వివరించడం జరిగినది. మరియు ఈ కార్యక్రమం లో నిర్దేశించిన 5 సూత్రాలను సవివరంగా వివరించినారు. ఈ కార్యక్రమంలో సర్వే లో పాల్గొన్న సిబ్బందికి మార్గదర్శకాలు మరోసారి తెలిపారు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాధాన్యత 100 శాతం ఉచితంగా పండ్ల తోటల పెంపకం, పట్టుపరిశ్రమ చేపట్టడం వలన వచ్చే లాభాలను, వ్యవసాయ పంటల గురించి వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలో కె .చంద్రవర్ధన్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎంపీడీవో కుమార రంగయ్య , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి .ఓబులేసు , పట్టుపరిసశ్రమ అధికారి ఎమ్ .వెంకట్రామ రాజు, వెటర్నరీ డాక్టర్ చంద్ర మోహన్ రెడ్డి, తహసీల్దార్ రెడ్డిలక్ష్మి , ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె.సునీల్ కుమార్, డి ఆర్ వి .మాధురి, ఏరువాక కేంద్రం కృష్ణప్రియ పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం పరిశోధకురాలు స్వాతికి పిహెచ్‌డీ పట్టా



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ నవంబర్ 28 :** కాకతీయ యూనివర్సిటీలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్ఎం విభాగానికి చెందిన పరిశోధకురాలు ఎస్. స్వాతి పిహెచ్‌డీ పట్టా అందుకున్నారు. "స్టేటస్ ఆఫ్ ఉమెన్స్ సానిటరీ వర్కర్స్ ఇన్ మున్సిపల్ కార్పొరేషన్స్ ఏ స్టడీ ఆఫ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్" అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ గోపు సుధాకర్ మార్గదర్శకత్వంలో సాగింది. పట్టా అందుకున్న సందర్భంగా విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, పరీక్షల నియంత్రణాధికారి, అదనపు నియంత్రణాధికారి, సూపర్వైజర్ తదితరులు స్వాతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ మహిళా శానిటరీ కార్మికుల ఆర్థిక%–%సామాజిక సాధికారతపై తన పరిశోధన సమాజానికి ఉపయోగపడుతుందని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఈ అధ్యయనం తోడ్పడుతుందని తెలిపారు.

# శక్తియాప్‌పై మహిళలకు అవగాహన



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 28 :** పులివెందుల పట్టణ పరిధిలోని న్యాక్ బిల్డింగ్ సమీపంలో గల రవణప్ప స్కూల్ నందు ఉన్న టెన్త్ క్లాస్ పిల్లలకు శక్తి యాప్ గురించి అవేర్నెస్ ఇచ్చి టోల్ ఫ్రీ నెంబర్స్ 100,112 గురించి చైల్డ్ మ్యారేజ్ చేసుకోవడం వలన జరుగు నష్టం గురించి పులివెందుల అర్బన్ సీతారామరెడ్డి వివరించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, రిజిస్ట్రేషన్ గురించి మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకోవాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవ చ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటా సర్వే

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



తొండూరు **కదిలించే వార్త/ నవంబర్ 28 :** తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నంపల్లె లో గురువారం రాత్రి ఇంటింటా ఫైలేరియా సర్వే నిర్వహించడమైనది. ఈ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రక్త నమూనాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫైలేరియా అనేది క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాది సోకుతుంది ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుడుతుంది. ఆ వ్యక్తి రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా దోమ శరీరంలోకి వెళ్తాయి. దోమలో అవి అభివృద్ధి చెందుతాయి తర్వాత ఆ దోమ ఇంకో ఆరోగ్యవంతమైన వ్యక్తి నీ కుడితే, ఆ వ్యక్తి కి ఫైలేరియా వస్తుంది. ఎక్కువగా దోమలు పెరిగేప్రదేశాలు. కాలువలు,డ్రైనేజీ,నిల్వ నీరు,చెత్త గుట్టలు,మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు పెరుగుతాయ అని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలు వృద్ధి చెందకుండా నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కాలువలు, చెత్త గుంతలను శుభ్రం చేస్తూ ఉండాలి,రాత్రి తప్పనిసరిగా దోమతెరాలు వాడాలి, ఫైలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలి అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, ఆశా కార్యకర్త శశికళ పాల్గొన్నారు.

# వేరుకుళ్లు తెగులుకు మందులను సకాలంలో పిచికారీ చేయాలి

### చామంతి, మినుము పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు
### శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ కుమార్



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 28 :** రైతులు సాగు చేసిన చామంతి, మినుమ, బుడ్డ శనిగ, పెసర పంటలకు సోకిన వేరుకుళ్ళు తెగులు నివారించేందుకు సకాలంలో మందులను పిచికారి చేస్తే పంటను రక్షించుకొనేందుకు అవకాశం ఉంటుందని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నందిపల్లె, కత్తులూరు గ్రామాల్లో రైతులు సాగు చేసిన చామంతి, పెసర, బుడ్డ శనిగ, మినుము పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్ర వేత్తలు పరిశీలించారు. రైతులు సాగు చేసిన చామంతి, పెసర, మినుము, బుడ్డ శనిగ పంటలకు సోకిన వేరుకుళ్లు తెగులును గమనించారు. చామంతి పంటకు వేరుకుళ్ళు తెగులు, బుడ్డ శనగకు తడి వేరుకుళ్ళు, మినుములో బూడిద తెగులు సోకడం జరిగిందని చెప్పారు. వర్షాలు కురవక ముందే రైతులు పంటలకు మందులను పిచికారి చేయాలని శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ కుమార్ కోరారు. చామంతి పంటకు సోకిన వేరుకుళ్లు తెగులు నివారణకు లీటర్ నీటిలో హెక్సాకోనజోల్ 2 ఎంఎల్ మందును పిచికారి చేయాలని రైతులను సూచించారు. అలాగే ఆకుమచ్చ తెగులుకు లీటర్ నీటిలో ప్రాపికొనజోల్ 1 ఎంఎల్ మందును కలిపి పిచికారి చేయాలని కోరారు. బుడ్డ శనగ పంటకు తడి వేరుకుళ్లు తెగులు కు లీటర్ నీటిలో 2 ఎంఎల్ మందును కలిపి చెట్టు మొత్తం తడిసేలా కొట్టాలని తెలిపారు. మినుము పంటలో బూడిద తెగులుకు మైక్లోబ్యూటనిల్ లీటర్ నీటిలో మందును 2 ఎంఎల్ కలిపి పిచికారి చేయాలని కోరారు. అలాగే 19:91:19 కూడా కలిపి పిచికారి చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో తుఫాను ప్రభావం ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకొని వర్షం రాక ముందు మందులు పిచికారి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ మాధురి, డాక్టర్ కృష్ణ ప్రియ, మండల వ్యవసాయ అధికారి శివ శంకర రెడ్డి, డిఎఎటిటిసి కొఆర్డినేటర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో త్రాగు నీటి పైపులైను ఏర్పాటు



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 28 :** వేంపల్లెలోని శ్రీ చైతన్య పాఠశాల పరిధిలో గత కొన్ని రోజులుగా పైపు లైన్ పగిలి తాగునీరు సరఫరా కాక పోవడంతో అ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవడం జరిగింది. ఈ విషయం అప్రాంత ప్రజలు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పంచాయతీలో పనులు చేసేందుకు పంచాయతీ కార్యదర్శికి, సర్పంచ్ కు చెక్ పవర్ లేక పోవడంతో చెక్ పవర్ ఉన్న డిఎల్ పిఓకు ప్రతి పనికి ఆమె దృష్టికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చెక్ పవర్ ఉన్న అధికారి అనుమతి ఇస్తేనే పనులు చేయాల్సిన పరిస్థితి రావడంతో అయా ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ అధికారులను కొరినప్పుటికి ప్రయోజనం లేకుండా పోయింది. షాదీఖానా సమీపంలో రోడ్డు పనులు చేస్తుండడంతో త్రాగునీటి పైపులు పగిలి మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో తాగునీటి సరఫరా కాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరిగింది. పంచాయతీ అధికారులు పని చేయక పోవడంతో వాటి పరిష్కారం చేసి ప్రజలకు తాగునీటిని అందించేందుకు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సొంత నిధులతో పైపు లైన్ పనులు వేయడం జరిగింది. సొంత నిధులతో పైపు లైన్ వేయడంతో అ ప్రాంత ప్రజలకు తాగునీటిని అందించడం జరిగింది. పగిలి పోయిన పైపు లైన్ స్థానంలో కొత్త పైపులు వేయడంతో అ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పైపు లైన్ పనులను టిడిపి నేతలతో కలిసి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పరిశీలించారు. సకాలంలో ప్రజలకు తాగునీటిని అందించాలని పంచాయతీ సిబ్బందిని సూచించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ అధికారులు అలాంటి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహమ్మద్ ఇనాయతుల్లా, వేమకుమార్, జబిబుల్లా, బాలకృష్ణారెడ్డి, గడికోట శివతో పాటు పల టిడిపి నేతలు పాల్గొన్నారు.

## నిద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు ?

### నిరుద్యోగ యువత కు నిరుద్యోగ భృతి ఎప్పుడు?

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్.



కమలాపురంకదిలించే వార్త/ నవంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారు అని జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం నాడు కమలాపురం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు. చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు. అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు విశ్వనాథ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల కదిలించే వార్త/ నవంబర్ 28 : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు

## పెరుమాండ్ల కృష్ణ కుటుంబానికి 2.5 లక్షలు లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ అందజేసిన కీర్తన గోల్డ్ లోన్స్



పరకాల కదిలించే వార్త/ నవంబర్ 28 : కీర్తన గోల్డ్ లోన్స్ సంస్థ, తమ కస్టమర్ అయిన పెరుమాండ్ల కృష్ణ కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ విడుదల చేసింది. కృష్ణ పెరుమాండ్ల, 19-08-2025న రూ 4,50,000 విలువైన గోల్డ్ లోన్ తీసుకొని అదే రోజు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఆయన అనుకోకుండా 18-09-2025న మరణించగా కీర్తన గోల్డ్ లోన్స్ సంస్థ తమ కస్టమర్ల భద్రత సంక్షేమంపై ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కృష్ణ మరణం తర్వాత అతని కుటుంబానికి రూ 2,50,000 లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ విడుదల చేసినది. ఈ క్లెయిమ్ 2025 అక్టోబర్ 30 న తనిఖీ చేయబడి ఇది వారి కుటుంబానికి పెద్ద సహాయంగా నిలిచినది. ఇది తమ ప్రతి కస్టమర్ కి భద్రత కల్పించడానికి కీర్తన గోల్డ్ లోన్స్ కృషి, కనుక ఈ సంఘటన, కీర్తన గోల్డ్ లోన్స్ సంస్థ కస్టమర్ భద్రత పై వారి నిబద్ధతను పటిష్టంగా ప్రతిబింబిస్తుంది. సంస్థ వారి కస్టమర్లకు డెత్ కవరేజ్ వంటి సేవలను సమర్థంగా అందిస్తున్నట్లు ఈ సహాయం తెలియజేస్తుంది. కీర్తన గోల్డ్ లోన్స్ యొక్క విధానాల ద్వారా, అనుకోకుండా మరణించిన కస్టమర్ కుటుంబం తమ ఆర్థిక భద్రతను పొందగలుగుతుందని ఈ సంఘటన వారి బ్రాండ్ నమ్మకాన్ని మరింత పెంచుతోంది అని ఆనందం వ్యక్తం చేశారు.

## రైతు బాంధవుడికి ఘన సన్మానం: బీటెక్ రవి కి పులివెందుల రైతుల దుశ్శాల్వ అభినందన



పులివెందుల కదిలించే వార్త/ నవంబర్ 28 : అంకాలమ్మ గుదురు సచివాలయంలో పనిచేసే ఉద్యోగి మోసం చేసి పారిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాన నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి కి మరియు వెంపల్లె టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కి నేడు ఘన సన్మానం జరిగింది. ఆ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలబడి, తన సొంత నిధుల నుంచి ఏకంగా ?15 లక్షలు రైతులకు అందించి, ఆయన వారి కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు. న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా, మోసపోయిన రైతులందరూ అంకాలమ్మ గుదురు టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఏకమై పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి ని కలిసి, శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ?రైతులకు ఆపదలో అండగా నిలిచి, భరోసా ఇచ్చిన బీటెక్ రవి ని కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు

## సిద్ధవటం, ఒంటిమిట్ట మండలలను కడప జిల్లాలోని ఉంచాలి

### సిద్ధవటం, ఒంటిమిట్ట నాయకులు



కడప కదిలించే వార్త/ నవంబర్ 28: సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని వైఎస్ఆర్సిపి స్టేట్ మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోని ఉంచాలని అన్నమయ్య జిల్లాలో కలిపితే సిద్ధవటం నుంచి రాయచోటికి పోవడానికి 80 కిలోమీటర్లు దూరం పడుతుందని రైతులు ధాన్యాన్ని మార్కెట్ చేసుకోవాలంటే అధిక ఖర్చు వుతుందని డీజిల్ బాడిగలు హోటల్ ఖర్చులు పని ఉంటే లాడ్జీలు వలన ప్రజలకు ఆర్థిక భారం పడుతుందని తెలిపారుఅదే కడప జిల్లాఅయితే మాకు రెండు కిలోమీటర్లు, ఐదు కిలోమీటర్లు దూరం లోనే ఉంది. కడపకు అర్ధగంటలో పోయి తిరిగి మా గ్రామానికి రావచ్చు, కడప టౌన్ కు త్రాగునీరు రావాలంటే సిద్ధవటం నుంచే రావాలి కాబట్టి దానికి నీటి చార్జ్ అనేది అధిక ఖర్చవుతుంది కాబట్టి ప్రక్కనే ఉన్న కడప జిల్లాలోనే సిద్ధవటం ,ఒంటిమిట్ట మండలాలను కలపాలని ప్రభుత్వాన్ని కోరారు మండలంలో ఒకరిద్దరిమీద రాజకీయ కక్షిత కాకుండా ప్రజలందరి యొక్క బాధను అర్థం చేసుకొని మా మనవి ఆలకించాలని వారు కోరారు. జగన్ గవర్నమెంట్ లో కూడా సిద్ధవటం మండలంను అన్నమయా జిల్లాలు కలుపుతుంటే అప్పటి అధికారులకు చెప్పి ఒప్పించామని ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఇలా చేయడం తగదని వీటి కోసం ఎంతటి ఉద్యమానికైనా సిద్ధపడతామని వారు తెలిపారు ఈ ఉద్యమం రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరామిరెడ్డి, బత్తల భక్తుడు, నీలకంఠారెడ్డి, కోటపాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలోప్రజా దర్బార్. బీటెక్ రవి.





పులివెందుల కదిలించే వార్త/ నవంబర్ 28: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు పులివెందుల టీడీపీ కార్యాలయంలో నేడు "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పాల్గొన్నారు . ఈ సందర్భంగా బిటెక్ రవి ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు.

## హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ లో సిఐ, ఎస్ఐ లకు అభినందనలు తెలిపిన బిజెపి నాయకులు



హనుమకొండ కదిలించే వార్త/ నవంబర్ 28: హనుమకొండ పట్టణంలోని ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినికి మాయ మాటలు చెప్పి అపహరించి తీసుకెళ్లిన కామారెడ్డి జిల్లా వ్యక్తిని 12 గంటల్లో కేసును చాకచక్యంగా చేదించి విద్యార్థినిని వారి తల్లిదండ్రుల చెంతన చేర్చి విద్యార్థి భవిష్యత్తును కాపాడినందుకు గాను శభాష్ అనిపించుకున్న సుబేదారి సిఐ రంజిత్ కుమార్, ఎస్సై సోని హనుమకొండ ఏసిపి నరసింహారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్ ఆధ్వర్యంలో సిఐ, ఎస్ఐ కి ఘన సన్మానం చేసిన భాజప నేతలు. ప్రజల సేవ కోసమే పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నది ప్రజలకు ఏమి ఇబ్బంది వచ్చినా సాధ్యమైనంతవరకు ప్రతి కేసును సేదించడమే మా కర్తవ్యం అని ఎసిపి నరసింహారావు డిపార్ట్మెంట్ వారిని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, ఓబిసి మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల రాజు, 10 వ డివిజన్ అధ్యక్షుడు ఉడుతల మురళి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సిరికొండ కవిత, 10వ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగపురి వనమాల, తదితరులు పాల్గొన్నారు.

## నేటి దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల కదిలించే వార్త/ నవంబర్ 28: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన మహా ఉద్యమ స్ఫూర్తిని మరలా స్మరించుకుంటూ, తెలంగాణ కోసం చేసిన చారిత్రాత్మక దీక్షలను గుర్తు చేసుకునే భాగంగా "దీక్షా దివాస్" కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజల్లో చోటుచేసుకున్న జోష్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన నిరాహార దీక్షలకు రాష్ట్ర ప్రజలు ఇచ్చిన విశేష స్పందనను మరోసారి గుర్తు చేసుకోవడం ఈ దీక్షా దీవాస్ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు హనుమకొండ, నక్కలగుట్ట కాళోజి సెంటర్ కోర్టు పక్కన కార్యక్రమం నిర్వహించ బడనున్నది. ఈ కార్యక్రమానికి పరకాల నియోజక వర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆహ్వానించారు.

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి సన్మానం



పులివెందుల అర్బన్ కదిలించే వార్త/ నవంబర్ 28: కళ్యాణదుర్గం పట్టణం లో డీఎస్సీ 2025 నూతనంగా నియమింపబడిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ నియామకాలలో జాప్యాన్ని నివారించి నూతన ఉపాధ్యాయుల నియామకం లో



తమ వంతు పాత్ర వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్ నిరుద్యోగ యువతను ఐదేళ్లపాటు దగా చేసాడని విమర్శించారు.

**డీఎస్సీని మెగా స్థాయిలో నిర్వహించి,**

తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, టిడిపి అంటే డిఎస్సీ, అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ లో జాతీయస్థాయి పోటీలకు శ్రీ విద్యాధరి విద్యార్థిని ఎంపిక



పులివెందుల అర్బన్ కదిలించే వార్త/ నవంబర్ 28: తిరుపతి జిల్లా చంద్రగిరి లో నవంబర్ నెల 22 నుండి 25వ తేదీ వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 అమ్మాయిల హాకీ టోర్నమెంట్ లో వై ఎస్ ఆర్ .కడప జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ విద్యాధరి హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న ఎన్. చరిత విజేతగా నిలవడమేగాక అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ అండర్ 14 హాకీ జట్టుకు ఎపికైంది. డిసెంబర్ నెల 22 నుండి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జరిగే జాతీయ స్థాయి అండర్ 14 హాకీ టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఎన్. చరిత రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయస్థాయిలో ఆడటానికి వెళ్ళటం పట్ల శ్రీ విద్యాధరి స్కూల్ సీ.ఈ.ఓ. భానుప్రకాష్, కరెస్పాండెంట్ నాగరాజు లు తమ హర్షం వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆ అమ్మాయికి తమ శుభాభినందనలు తెలియజేసారు.

## శనగ - ఆముదం పంటలలో సస్యరక్షణ పద్ధతులు పాటించండి

### మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి





తొండూరు కదిలించే వార్త/ నవంబర్ 28: పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి మరియు టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం సెనగ మరియు ఆముదం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగ లో ప్రధానంగా వేరుకుళ్ళు మరియు మొదలు కుళ్ళ తెగులు ఆశించినట్లు గమనించడం జరిగింది. దీని నివారణకు ఒక్క లీటర్ నీటికి 1 ఎం ఎల్ టేబు కొనజల్ లేదా ఒక లీటర్ నీటికి ఒక గ్రాము పోసిటైల్ ఆల్ (అల్లిట్) మరియు మల్టీకే ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆముదం పంట లో బూజు తెగులు నివారణకు తయోఫినైట్ మిథైల్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తరువాత అచ్చవెల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీతో అందిస్తున్న పురుగు మందులను పంపిణీ చేశారు. అచ్చివెల్లి గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ సాయి ప్రసన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పావని మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ బిటెక్ రవి





సింహాద్రిపురం కదిలించే వార్త/ నవంబర్ 28: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారులి శుక్రవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నేడు "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల ప్రైవేటీకరణకు గరుడ చెడులో రచ్చబండ ...






కనేకల్ న్యూస్ కదిలించే వార్త/ నవంబర్ 28: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేగంగా జరుగుతున్న సందర్భంగా కనేకల్ మండల పరిధిలోని గరుడచెడు. బిదురుకొంతం గ్రామంలో కనేకల్ మండలం మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి. ఆలేరు రాజగోపాల్ రెడ్డి. ఆధ్వర్యంలోకోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా ప్రయోజన పథకాలను ప్రైవేటీకరణ పేరిట ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ప్రజలు అంగీకరించాలని విమర్శించారు. ఏ గ్రామంలోకి వెళ్లిన పెద్ద ఎత్తున తరలివచ్చికోటి సంతకాల సేకరణల తమ మద్దతు ప్రకటిస్తున్నారు . అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. హళ్లి నాగరాజు. చంద్రశేఖర్ రెడ్డి. ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్కు పోటీపడే విద్యార్థులకు అద్భుత అవకాశం

### - వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్లో

### -జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలు నమూనా పరీక్ష




సింహాద్రిపురం కదిలించే వార్త/ నవంబర్ 28: విద్య, విలువలు, విశ్వసనీయతలే పునాదిగా ఆవిర్భవించిన వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుల సమస్యలకు సకాలంలో స్పందిస్తూ,వాటి సత్వర పరిష్కారానికై చొరవ చూపుతూ, అనతి కాలంలోనే అందరి ఆదరాభిమానాలను చూరగొన్న విషయం అందరికీ తెలిసిందే. ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడడంలో రాజీలేని పోరాటం సాగిస్తున్న అసోసియేషన్... ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్, ఐటీ రిటర్న్ వంటి సందర్భాలలో ఉపాధ్యాయులకు సదా అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు, సాంకేతిక సహకారం అందిస్తున్న సంగతి తెలియంది కాదు. చదువులో చురుగ్గా ఉండి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థి నేస్తంగానూ వెలుగొందుతోంది వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జాతీయ ఉపకార వేతనాల పరీక్ష ఎన్ఎమ్ఎమ్ఎస్ రాసే 8 వ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించడం ద్వారా అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ఎన్ ఎం ఎం ఎస్ ఆశావహులకు ఎంతగానో ఉపకరించే ఈ నియోజకవర్గస్థాయి పరీక్ష వివరాలు ఇవే.

**పరీక్ష తేదీ: 30 వ తేది ఆదివారం సమయం: ఉదయం 9:30 గంటల**

నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వేదిక: ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్), అహోబిలాపురం, పులివెందుల. ఒక్కో పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులైనా పాల్గొనవచ్చు. అందరికీ మధ్యాహ్నం భోజనం ఉంటుంది. భోజనం పిదప ఫలితాలు ప్రకటించి, బహుమతులు అందజేయబడతాయి. ప్రథమ బహుమతి: రూ.5000. ద్వితీయ బహుమతి: రూ.3000. తృతీయ బహుమతి : రూ.2000. ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 10 మందికి కన్సొలేషన్ బహుమతులు ఉంటాయి. పులివెందుల నియోజకవర్గంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్థులను ఈ పరీక్షకు సన్నద్ధం చేసి ఎక్కువ మంది విద్యార్థులను తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9885560568, 8639345661, 8978011171, 9014998879, 8074158249 వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్, పులివెందుల డివిజన్.

## శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి



అనంతపురం కదిలించే వార్త/ నవంబర్ 28: శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో, స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం నందు నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే గారు స్త్రీ విద్యకు ప్రాధాన్యత యిచ్చి మహిళా సాధికారకతకై అశేషమైన కృషి చేశారని వారితో పాటు వారి సతీమణి సావిత్రి బా పులే గారిని సైతం సమాజ సేవకు ముందుండి నడిపించారని వారి ఆశయ సాధన దిశగా, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు.ఆనంద్ నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శివ శంకర్ బిసి సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, వెనుకబడిన తరగతుల సంఘ నాయకులు, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది మరియు ఇతర పుర ప్రముఖులు హాజరయ్యారు.

## వైకాపా నాయకుని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి

### అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 28:** పులివెందుల పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన వైకాపా నాయకుడు శ్రీరంజన్ రెడ్డి ఇటీవల కాలంలో కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరంజన్ రెడ్డిని శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను యాదవ్, చెర్లోపల్లి శ్రీనివాస రెడ్డి, గంగరాజు లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి కనుక్కొని అధైర్య పడవద్దు వైకాపా పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### ప్రతి ఒక్క మహిళ విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ముందుకు వెళ్లాలి

### రూరల్ సీఐ ఎన్.వి రమణ,



లింగాల **కదిలించే వార్త/ నవంబర్ 28:** ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి రమణ, లింగాల ఎస్సై అనిల్ కుమార్ సైబర్ నేరాలు ఇటీవలగా మహిళల పట్ల జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ ఇతరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లో పూర్తి అవగాహనతో కలిగి ఉండాలని, అపరిచితులతో చాటింగ్ చేయడం వారిని ఫాలో కావడం మంచిది కాదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు గాని ఇంట్లో తల్లిదండ్రులకు కానీ తెలియజేయాలని ఏదైనా సమస్య ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని పూర్తిగా విద్యార్థి దశలో మంచి అలవాట్లను ఏర్పరచుకొని ప్రథమ స్థానంలో



ఉత్తీర్ణులై తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.ఎవరైనా ఏదైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలన్నారు. ఇవాళ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇవాళ మహిళలే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మంచి ఉన్నత పదవులు రాణిస్తున్నారని గుర్తు చేశారు.క్రీడారంగంలో ప్రపంచం గర్వించదగ్గ క్రికెట్ రంగంలో రాణించి ప్రపంచ కప్ సాధించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. మహిళా ప్రపంచకప్ మన రాష్ట్రానికి మన జిల్లాకు చెందిన శ్రీ చరణి తనదైన శైలిలో కీలక పాత్ర పోషించి ప్రతిభ కనబరిచి ప్రపంచ కప్ గెలుచుకోవడంలో వెన్నెముకగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే అని ప్రతి ఒక్క మహిళ విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ముందుకు వెళ్లాలి విజయం సాధించాలన్నారు.. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎన్ వి రమణ లింగాల ఎస్సై అనిల్ కుమార్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



పరకాల **కదిలించే వార్త/ నవంబర్ 28:** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని పెద్దరాజీపేట ఆరవ వార్డులోని స్వర్గీయ. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో పూలమాలలువేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, పరకాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మడికొండ సంపత్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎస్టీ సెల్ కమిటీ పరకాల నియోజకవర్గ కన్వీనర్ పాలకుర్తి శ్రీను, షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ గూడెల్లి సదన్ కుమార్, నాయకులు పసుల రాజకుమార్, ఉడుత సంపత్, మడికొండ రామూర్తి, మంద సురేష్, బొజ్జం సాయి, మోతే పెద్ద రాజయ్య, మోతే చిన్న రాజయ్య, అల్లే రాజయ్య, అడపా బాపూరావ్, మోరే పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతా అవగాహన కార్యక్రమం



తొండూరు **కదిలించే వార్త/ నవంబర్ 28:** కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల గ్రామీణ సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి. మురళి నాయక్, ఎస్డిపిఓ ఎన్. వెంకట రమణ పర్యవేక్షణలో సిబ్బందితో శుక్రవారం మల్లెల గ్రామ మహిళా పోలీసులు తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో మహిళా భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,మహిళలకు వ్యక్తిగత భద్రతా చర్యలు,సైబర్ అవగాహన,మహిళల రక్షణ కోసం వివిధ చట్టాల కింద అందుబాటులో ఉన్న చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన కల్పించారు. 112, 181, 1930 టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా వారికి వివరించారు. వారు ఆత్మవిశ్వాసం,ఇతరుల పట్ల గౌరవం పెంపొందించుకోవడానికి మరియు వేధింపులు లేదా హింసకు సంబంధించిన ఏవైనా సంఘటనలను వెంటనే నివేదించడానికి కూడా ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళో ద్ధరణకు

## జ్యోతిరావు పూలే కృషి అభినందనీయం. వెంకటముని.



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త/ నవంబర్ 28:** సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతిరావు పూలే కృషి అభినందనీయమని జ్యోతిరావు పూలే ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు కె.వెంకటముని తెలిపారు. శుక్రవారం చంద్రగిరి బస్టాండు నందు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కె. వెంకటముని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు ఆయన చేసిన కృషి అభినందనీయం అన్నారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని లాంగ్రేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి గా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్యా సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని కొనియాడారు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని కొనియాడారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి భారతీయులలో ఈ జంట ఉన్నారని గుర్తు చేశారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనేనని తెలిపారు. అంటరానితనము కుల నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు కృషి చేసినట్లు తెలిపారు. మహిళా పరస్పర సహకార సంఘం సిఈవో సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ పూలే ఆశయసాధనకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాలుకు చెందిన వారందరూ కూడా పనిచేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కమిటి గౌరవ అధ్యక్షులు సిఎం కేశవులు, ప్రధాన కార్యదర్శి రావూరి చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు మురగయ్య, సుబ్రహ్మణ్యం యాదవ్, ముని రాజు, దొరస్వామి, వెంకటాద్రి, టి ఏ ప్రసాద్, నరేష్ కుమార్ నాయుడు, ఎస్ రాము, మంచూర్ బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి.

### ఆశాల కు పర్మినెంట్ కోసం ఉద్యమాలు.

### ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నిర్మాణ మహాసభ

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్



కమలాపురం**కదిలించే వార్త/ నవంబర్ 28:** ఆశాల సమస్యలపై పోరాటాలు అనేక మంది అధికారులకు, అధికార పార్టీ మంత్రులకు ఇచ్చిన వినతుల సందర్భంగా అధికారులు, మంత్రులు అంగీకరించిన ఆశాలకు సంబంధించిన అన్ని అంశాలపై జీవోలు విడుదల చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కమలాపురం నియోజకవర్గనిర్మాణ మహాసభ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపురంలో నిర్వహించిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నియోజకవర్గ మహాసభ లో నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లైన ఆశా కార్మికుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్న అన్నారు. కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలును వ్యతిరేకిస్తూ సాగిన రైతాంగ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఆశా వర్కర్లు నేషనల్ హెల్త్ మిషన్లో అతి తక్కువ పారిస్తోషికంతో మాతా, శిశు సంరక్షణకు పని చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసర సేవలు అందించాలని ఆశాలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ,కే కల్పన మాట్లాడుతూ రాష్ట్రాలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని, భేటీ బచావో- బేటి పడావో నినాదాలు ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఆశా వర్కర్ల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. వేతనాలు చాలకా కుటుంబ పోషణ భారమై ప్రైవేటు ఫైనాన్స్ లు పెద్ద అప్పులు తీసుకొని అప్పులు చెల్లించలేక ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధిక పని భారముతో మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలై మరణిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశా కార్యకర్తలను పారిశుద్ధ కార్మికులుగా చూస్తున్నారని తెలిపారు.

### మహాసభ తీర్మానాలను ప్రవేశపెట్టి

### ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగినది.

కనీస వేతనం 26,000 చెల్లించాలని, కార్మికులకు నష్టం చేకూర్చే లా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఆశావర్కర్లకు జాతీయ సెలవులు, పండగ, వారాంతపు సెలవులు, క్యాజువల్ సెలవులు, మెడికల్ లీవులు ఇవ్వాలని,రాజకీయ నాయకుల జోక్యాన్ని తొలగించాలని, ఆశా వర్కర్లు సర్వీస్ లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, దహన సంస్కారాలకు 20 వేలను ప్రభుత్వం ఇవ్వాలని, పనివారం తగ్గించాలని, ఏఎన్ఎం జిఎన్ఎం వంటి పర్మనెంట్ పోస్టుల నియామకాలలో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు. ఈ మహాసభలలో. పి చంద్రశేఖర్ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి, ఆశా వర్కర్స్ యునియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతమ్మ ఉపాధ్యక్షులు శోభారాణి వరలక్ష్మి అనసూయ కోశాధికారి అమ్ములు నాయకులు అనిత సుధారాణి మంజుల పద్మ వరలక్ష్మి అనసూయ ఈశ్వరి ప్రభావతీ లక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

## రుయా, స్విమ్స్ ఆసుపత్రులలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

### ఆర్డీవో రామ్మోహన్ కు సిఐటియు నేతలు వినతి.



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త/ నవంబర్ 28:** రుయా, స్విమ్స్ ఆసుపత్రులలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తీవ్రమైన పని భారాన్ని తగ్గించాలని నేడు ఆర్డీవోకు సీఐటీయూ నేతలు కార్మికులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవోతో కార్మికుల సమస్యలను వివరించడం జరిగింది . ఈ చర్చలలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నాయకులు కే వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి కార్మికులు సమస్యలను వివరించారు. వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆసుపత్రిలో కార్మికులు గత నాలుగు సంవత్సరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేతనాలు పెరగకుండా కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను వెల్లదీస్తున్నారని గతంలో ఈ సమస్యలపై సమ్మె జరిగిన సందర్భంలో ఆర్డిఓ ఏఎస్పీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మెను విరమించిన సంగతి గుర్తుచేస్తూ మీరిచ్చిన గడువు పూర్తి అయిందని వెంటనే ఈ సమస్య పట్ల జోక్యం చేసుకొని పరిష్కరించాలని విన్నవించడం జరిగింది. స్విమ్స్ కార్మికులకు శానిటేషన్ అనే పేరును తొలగించి వార్డు బాయిలుగా గుర్తించాలని సమ్మె కాలంలో పెట్టిన డిమాండ్లన్నీ నెరవేర్చాలని ఆ సందర్భంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కూడిన యాక్సి కమిటీ ఏర్పాటు చేయడం ఆ కమిటీకి సమస్యలు వివరించడం జరిగిందని వెంటనే ఆ కమిటీ రిపోర్టులు ఆధారంగా ఈ సమస్యలన్నీ సమస్యలన్నీపరిష్కరించాలని కోరడం జరిగిందనీ అన్నారు. రుయా ఆసుపత్రిలో గతంలో 500 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పుడు 250 మంది కార్మికులు ఎంఎన్ఓలో ఎఫ్ఎన్ఓలో సార్జెంట్లు వాటర్ మెన్లు గార్డెన్ లో రేడియో గ్రాఫర్లు ఇలా అనేక విభాగాలకు చెందిన వాళ్లు ఉండేవారు. నేడు ఆసుపత్రి పడకల సామర్థ్యం 1200 నుండి 1500 బెడ్ల సామర్థ్యం కలిగి ఉన్నదనీ ఉన్నారు. 1500 బెడ్ల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిలో పాత లెక్కల ఆధారం తీసుకున్న 500 పడకల ఉన్నప్పుడు 250 మంది కార్మికులు ఉన్న విధంగా తీసుకుంటే కూడా ఇప్పుడు 750 మంది కార్మికులు పనిచేయాల్సిన చోట కేవలం 83 మంది దగ్గర మాత్రమే పనిచేయించి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రుయా యాజమాన్యంతో జరిగిన చర్చల సందర్భంగా 16 మంది కొత్తగా నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయినటువంటి వాళ్ళు వస్తున్నారని కనీసం కొంతైనా ఉపశమనం ఉంటుందని యాజమాన్యం తెలియజేసింది. ఆ 16 మంది కూడా వచ్చి విధుల్లో జాయిన్ అయినటువంటి పరిస్థితి లేదని కంటి తడుపు చర్య కాకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని పని భారాన్ని పూర్తిగా తగ్గించాలని తెలియజేశారు. సిబ్బంది కొరత వల్ల మహిళలకు ఆపరేషన్ సమయంలో సేవింగ్ చేయాల్సివస్తే మహిళలకు మహిళల దగ్గర చేయకుండా మహిళలకు కూడా పురుషులే సేవింగ్ చేసే దుర్భరమైన పరిస్థితి నెలకొని ఉన్నది. సమస్యల వలయంలో ఉన్న రుయా ఆసుపత్రి గురించి పట్టించుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. రుయా ఆసుపత్రిలోనే కాంట్రాక్ట్ కార్మికులు గా పని చేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా వచ్చిన పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ భాస్కర్ నాయుడు కంపెనీ 50 సంవత్సరాలు పైబడితే ఉద్యోగాల్లో నుంచి 70 మందిని తొలగించారని ప్రభుత్వ రిటైర్మెంట్ జీవోల ప్రకారం 60 నుండి 62 సంవత్సరాలకు పొడిగిస్తే ఇక్కడ 50 ఏళ్లకే ఇంటికి పంపించడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వీటన్నిటి పై స్పందించిన ఆర్డిఓ సోమవారం రోజు సిమ్స్ ఆసుపత్రిలో యాజమాన్యంతో సమావేశం, రుయా ఆసుపత్రిలో యాజమాన్యంతో సమావేశం జరిపి చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్మికులు రవి సూరి , జనార్దన్ మునికృష్ణ కోటయ్య రవీంద్ర, రుయా ఆసుపత్రి కార్మికులు గురవయ్య ముని చంద్ర నరసింహులు కాంచనమాల రాధా తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ కీళ్ల మార్పిడి శాస్త్ర చికిత్సల ఓ పి డి ప్రారంభం

### డాక్టర్ దినేష్ మన్ని



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 28:** రోబోటిక్ కీల మార్పిడి సరస్సుకితలు మోకాళ్లు తుంటి సరస్సు చికిత్స వంటి రోగాలకు ఆధునిక చికిత్స ద్వారా నయం చేయబడుతుందని బెంగళూరుకు చెందిన మణిపాల్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ దినేష్ మన్ని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పడిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎముకలు కీళ్లు మోకాళ్లు అరుగుదల తదితర రోగాలకు ఆధునిక శాస్త్ర చికిత్స ద్వారా నయం చేస్తామని తెలిపారు ఎందుకు తిరుపతిలోని రెడ్డి రెడ్డి కాలనీలో శ్రీ వెంకటరమణ హార్ట్ అండ్ మెటాలిటీ హాస్పిటల్ లో ప్రతి నెల మూడవ శుక్రవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఓపిడి ఇవ్వనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎముకలకు సంబంధించిన క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను తేలికగా ఎన్ఎస్ ఎముకలకు సంబంధించిన క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను తేలికగా దసరా చికిత్స ద్వారా నియంత్రించవచ్చునని ఆయన తెలిపారు. రోబోటిక్ కీల మార్పిడి శశికితలు ద్వారా మోకాలు తుంటి కీళ్ల మార్పిడి ఆటో స్పోర్ట్ల సర్జరీ వెన్నుముక నర్మల సమస్య తదితర ఆరోగ్య సమస్యలను చికిత్స ద్వారా నయం చేస్తామని ఆయన తెలిపారు సంబంధిత వ్యాధులు కలిగిన వారు ప్రతినెల మూడవ శుక్రవారం తనను సంప్రదించి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆయన వివరించారు. ఓ పి డి తీసుకునేందుకు 97030 58010, 9986456234 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు

## టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్న వెలగపూడి

## ప్రకాష్ రావును వెంటనే అరెస్టు చేయాలి

### శివానంద స్వామి డిమాండ్




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 28:** టిటిడి ధార్మిక సంస్థలో నాలుగు వేల మంది అన్య మతస్థులు పనిచేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్న గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాష్ రావు వెలగపూడి ని వెంటనే పోలీస్ శాఖ అరెస్టు చేయాలని తిరుపతిలోని శివకామేశ్వరి శక్తిపీఠం పీఠాధిపతి శివానంద స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తిరుపతి ప్రెస్క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు అమెరికా దేశంలో హిందూ ధార్మిక సంస్థలను నెలకొల్పి భారతదేశంలో క్రైస్తవులుగా మారిన హిందువులను గర్ల్ వాపసి చేస్తున్నాము అని తప్పులు ప్రచారం చేసుకుని అమెరికాలో ఇప్పటివరకు కోట్లాది రూపాయలు విరాళాలుగా ఆర్జించారని అన్నారు. అమెరికాలో ఉన్న హిందువులను మోసం చేయడమే ప్రకాష్ రావు ఉద్దేశమని అన్నారు . కూటమి ప్రభుత్వం వచ్చాక టిడిపిలో కార్మిక విలువలతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు కేవలం కోట్లాదిమంది హిందూ భక్తుల మనో భావాలను దెబ్బతీసే విధంగా అలాగే టిటిడి పై బురద చల్లే ప్రయత్నం గానీ ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీటీడీలో ప్రచారణ కార్యక్రమం ప్రారంభమైంది అని ఇందులో భాగంగానే టీటీడీ చైర్మన్ అన్ని మతస్థులు టీటీడీకి దశలవారీగా తొలగిస్తున్నారని ఆయన తెలిపారు. విరగపూడి ప్రకాష్ రావు టీడీపీ పై బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే ఇటువంటి నిరాధారమైన ఆధారం లేని ఆరోపణ చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విదేశాలలో ధార్మిక సంస్థల పేరుతో నిధులు సేకరించే ప్రయత్నం బ్రో భాగమే అన్నారు. ధార్మిక సంస్థల పేరుతో నిధులు సేకరిస్తున్న సంస్థలకు విరాళాలు ఇవ్వకండి విడుదల చేయడంతో విడుగపూడి ప్రభాకర్ రావు వెంటనే ఆ ప్రకటనను రాజకీయాలను కోరుతూ లేని పక్షంలో కేసు వేస్తామని బెదిరించడం దారుణమన్నారు. ఆయన పోలీసులను కోరారు

## నాగలాపురం వేదనారాయణ స్వామి ఆస్తులను కాపాడండి

### సనాతన ధర్మ పర్యవేక్షణ సంస్థ, హిందూ చైతన్య వేదికలు డిమాండ్




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 28:** శ్రీకృష్ణదేవరాయలు తన తల్లి కోరిక మేర నాగలాపురంలోని వేదనారాయణ స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర మనకు తెలియజేస్తుందని అయితే ఈ ఆలయానికి సంబంధించిన భూములను కొందరు వ్యక్తులు అన్యాక్రాంతంగా కబ్జా చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఈ సంస్థలకు చెందిన చేనేపల్లి కిరణ్ కుమార్ స్వాములు ఆరోపిస్తున్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ టిటిడి యాజమాన్యం కు అనేక సందర్భాలలో వినతిపత్రాలు మంచిదానికి వెళ్లిన కనీసం టీటీడీ ఈవో కలిసేందుకు అనుమతిని కూడా ఇవ్వలేదని ఇంత నిర్లక్ష్య ధోరణితో టిటిడి వంటి ధార్మిక సంస్థ పనిచేస్తుండడం బాధాకరమని వారు ఆవేదన చెందారు. టీటీడీ ధార్మిక కార్యక్రమాలకే కాక టీటీడీకి సంబంధించిన దేవాలయాల ఆస్తులను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని వారు గుర్తు చేశారు. వేదనారాయణపురంలో పనిచేస్తున్న వీఆర్వో నాగభూషణం ఎమ్మార్వోలు అక్కడ ఇతర నాయకులు కలిసి ఆలయ భూములను కబ్జా చేస్తున్నారని వారు తీవ్ర స్థాయిలో మండిపడుతూ ఆరోపించారు. వీఆర్వో భూములను ఇష్టమొచ్చినట్లు దోచేసుకుంటున్నారని వారు ఆరోపించారు. ఆలయానికి ముందు భాగాలు ఉన్నా రెండు ఎకరాల భూమిని గృహ నిర్మాణాలపై పట్టాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే సర్వే నెంబర్లు 969 /45 లోని స్థలాలను సర్వే నెంబర్లు మార్చి వీఆర్వో తన భార్య పేరుతో కబ్జా చేశారని కూడా వారు తెలియజేశారు. మరోచోట చింత చెట్లు కానుక చెట్లతో విస్తారంగా ఖాళీగా ఉన్న స్థలాన్ని కూడా ఈ మధ్యకాలంలో చదును చేసి మైదానంగా తయారు చేశారని తెలిపారు. ఇంత జరుగుతున్నా అక్కడ పంచాయితీ శాఖకు చెందినవారు గానీ ఆలయానికి చెందిన అధికారులు గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది అన్నారు. గుడి మాన్యానికి సంబంధించిన భూములను సర్వే చేసి ఆలయ భూములుగా గుర్తించి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత టీటీడీ యాజమాన్యంపై ఉందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఈ విషయంలో జోక్యం చేసుకొని టీటీడీ ఆస్తులను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు విజయ్ లు పాల్గొన్నారు

## ఎమ్ రమేష్ నాయుడు కుటుంబ

## సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్సీ

### రత్నమ్మ చిత్రపటానికి పుష్పాంజ

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి





పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 28:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎమ్ రమేష్ నాయుడు మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ ఇటీవలపరమపదించారు.ప్రొద్దటూరు, పొట్లదుర్తి లోని నివాసంలో చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎమ్. రమేష్ నాయుడు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తుగూట్ల రాఘవ రెడ్డి, చప్పిడి మహేష్ నాయుడు , ఓ.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల టిడిపి పార్టీ కార్యాలయం లో
# ముఖ్య నాయకుల, సమావేశం



వేముల కదిలించే వార్త/ నవంబర్ 28: తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు పులివెందుల నియోజవర్గం వేముల మండల లో బూత్ వెరిఫికేషన్ గురించి పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పులివెందుల నియోజవర్గం ఇంచార్జి మా రెడ్డి రవీందర్ రెడ్డి మరియు హెచ్ సి ఎల్. ఛైర్మెన్ మా రెడ్డి జోగి రెడ్డి తో తెలుగుదేశంపార్టీ వేముల మండల అధ్యక్షులు బ్రహ్మయ్య, మరియు గోవింద సుబ్బయ్య రాష్ట్ర డైరెక్టర్ ఏపీ స్టేట్ దాసరి వెలఫరె అండ్ డెవలమన్ట్ సోసిటీ, తెలుగుదేశం నాయకులు పి బి వి వి రమణ రెడ్డి, పసుపులేటి మనోజ్ కుమార్.. ముఖ్య నాయకులు సమీక్షను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు పులివెందుల నియోజకవర్గం లోని వేముల మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సమావేశాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం .



కనేకల్ న్యూస్ కదిలించే వార్త/ నవంబర్ 28: రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు కణేకల్ మండలం, పూలచెర్ల పంచాయితీ, పుల్లంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి . మాజీ మండలం కన్వీనర్ సుదర్శన్ . పుల్లంపల్లి గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి .శంకర్ రెడ్డి . తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా, అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు....

## అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135 వర్ధంతి సందర్భంగా



అనంతపురంకదిలించే వార్త/ నవంబర్ 28: అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణంలో తెలుగుదేశం లీడర్ కమ్మూరు నాగరాజు ఈ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఉపాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ ఆర్ ఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉజ్వల్ తదితరులు పాల్గొని మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# రైతు బాంధవుడికి ఘన సన్మానం

బీటెక్ రవి కి పులివెందుల రైతుల దుశ్శాల్వ అభినందన



సింహాద్రిపురంకదిలించే వార్త/ నవంబర్ 28: సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గుడురు సచివాలయంలో పనిచేసే ఉద్యోగి మోసం చేసి పారిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాన నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి కి మరియు వెంపల్లె టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డికి నేడు ఘన సన్మానం జరిగింది. ఆ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలబడి, తన సొంత నిధుల నుంచి ఏకంగా ?15 లక్షలు రైతులకు అందించి, ఆయన వారి కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు. న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా, మోసపోయిన రైతులందరూ అంకాలమ్మ గుడురు టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, బాబు రెడ్డి ల ఆధ్వర్యంలో ఏకమై పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి ని కలిసి, శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ?రైతులకు ఆపదలో అండగా నిలిచి, భరోసా ఇచ్చిన బీటెక్ రవి ని కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# మహిళల భద్రతకు భరోసా 'శక్తి' యాప్..

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శక్తియాప్ పై

గ్రామీణ మహిళల్లో అవగాహన చేసిన గుంతకల్లు శక్తి టీం

గుంతకల్లు మండలం తిమ్మాపురం, ఉరవకొండ మండలం బూదగవి...

బెళుగుప్ప మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త/ నవంబర్ 28: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...ఈరోజు జిల్లాలో మహిళలు, బాలికల భద్రతే ముఖ్యమని ప్రతి ఒక్కరు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని గుంతకల్లు సబ్ డివిజన్ శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు. కళాశాలలు,పాఠశాలు, మరియు గ్రామీణ మహిళలకు 'శక్తి' యాప్ వినియోగం పై అవగాహన చేశారు. 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి' యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి వివరించారు. మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మహిళ, బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 100/ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆలిండియా మహాసభలు జయప్రదం కోసం
# గణేష్ నాయక్ భవనం నందు పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు




అనంతపురం,కదిలించే వార్త/ నవంబర్ 28: సిఐటియు ఆలిండియా మహాసభలు జయప్రదం కోసం గణేష్ నాయక్ భవనం నందు పోస్టర్ ఆవిష్కరించిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్ వి నాయుడు , ఎస్ నాగేంద్ర కుమార్, జిల్లా కోశాధికారి ఎం నాగమణి, జిల్లా,ఉపాధ్యక్షులు టి గోపాల్, శకుంతల, జిల్లా కార్యదర్శులు, ముత్తుజా,రమాదేవి పాల్గొన్నారు. 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకూ 5 రోజుల పాటు విశాఖపట్టణంలో జరిగే సిఐటియు 18వ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి!! ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సిఐటియు ఆలిండియా 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకూ 5 రోజుల పాటు విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీ, కన్వెన్షన్ సెంటర్ బీచ్ రోడ్డులో జరుగుతున్నాయి. ఈ ఆలిండియా మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొంటారు, వివిధ దేశాల ట్రేడ్ యూనియన్ నాయకులు ఈ మహాసభలో పాల్గొని సౌహార్ద్ర సందేశం ఇస్తారు. సిఐటియు 1970వ సంవత్సరంలో ఏర్పడింది. సిఐటియు ప్రారంభం నుండి చిరుద్యోగుల, కార్మికుల, ఉద్యోగుల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నది, నిరంతరం ఉద్యోగ, కార్మిక వర్గాల కోసం పని చేస్తున్న సిఐటియు మహాసభలు జయప్రదం కోసం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో వివిధ రూపాల్లో కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, జనవరి 4న ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగ సభలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యోగులకు, కార్మికులకు సిఐటియు జిల్లా కమిటీ పిలుపునిస్తోంది. గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బీజేపీ మోడీ, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ప్రజావ్యతిరేక పాలన చేస్తున్నాయి. బీజేపీ హిందు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చి పాలన సాగిస్తున్నది. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నది. పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నది. పెట్టుబడిదారుల దోపిడికి అడ్డంగా ఉన్నాయని కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలు, నిరసనలను పట్టించుకోకుండా 29 కార్మిక చట్టాలు రద్దు చేసి 4 లేబర్ కోడ్లు అమల్లోకి తీసుకొచ్చేందుకు నవంబర్ 21న నోటిఫై చేసి అమలు చేయబోతున్నారు. దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్న ఈ లేబర్కోడ్ను స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక, ప్రగతిశీల సంస్కరణలుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ఎక్స్లో పోస్ట్ చేయడం హాస్యాస్పదంగా ఉంది. నేడు దేశవ్యాప్తంగా పిల్లలకు, మహిళలకు రక్షణ లేదు. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించకుండా రాత్రిపూట మహిళలు పని చేయాలని లేబర్కోడ్స్లో పెట్టి అమలుకు పూనుకోవడం మహిళల పట్ల ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుంది. పని ప్రదేశాల్లో లైగింక వేధింపుల నిరోధక, నివారణ చట్టం 2013 దేశవ్యాప్తంగా, సక్రమంగా అమలు చేయని ప్రభుత్వం మహిళలు రాత్రిపూట పని చేయాలని చెప్పడం మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతంది. కార్మికులకు, ఉద్యోగులకు నష్టదాయకమైన లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా సిఐటియు అఖిల భారత మహాసభల్లో చర్చించి రాబోయేటువంటి కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేయడానికి ఈ మహాసభల్లో ప్రణాళికలు రూపొందించబోతున్నాం. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఉన్న పెన్షన్ పోయింది. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేవు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్లు అమలు కావడం లేదు. స్కీమ్ కార్మికులకు జీతాలు పెంచలేదు. బిల్డింగ్, మైనింగ్, బీడీ కార్మికుల సంక్షేమం కోసం సెస్ వసూలు చేసి కార్మికుల సంక్షేమ బోర్డులు నిర్వహించాలి. కాని ఈ సంక్షేమబోర్డుల ద్వారా కార్మికులకు చెల్లించాల్సిన క్లయిమ్స్ను చెల్లించడం లేదు. కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పూర్తిగా పోయింది. కాంట్రాక్ట్ కార్మికులు జీవిత కాలం పని చేసి ఎటువంటి ప్రయోజనాలు లేకుండా కాంట్రాక్ట్ కార్మికులుగానే రిటైర్ అవుతున్నారు. ప్రజల సంపదలైన విశాఖ స్టీల్ ప్లాంట్తో సహా అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను, రైల్వేలను, బ్యాంకులు, ఎల్బిసి, పోస్టల్, డిఫెన్స్, బొగ్గు గనులు, సిమెంట్ తదితర వాటన్నింటినీ ప్రైవేటీకరిస్తూ అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారు. భారీ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్లో 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసు, నష్టపరిహారం లేకుండా యాజమాన్యం తొలగించింది. 75 రకాల షెడ్యూలు పరిశ్రమలలో కార్మిక చట్టాలు ఏ రోజు కూడా అమలు కాలేదు.ప్రభుత్వ పాలకులే యాజమాన్యాల పక్షాన చేరి పరిశ్రమల్లో ఎటువంటి తనిఖీలు చేయకపోవడంతో తరచు ప్రమాదాల్లో కార్మికుల ప్రాణాలు ఎగిరిపోతున్నాయి. ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరుగుతున్నాయి. కానీ దీనికనుగుణంగా జీతాలు పెరగడం లేదు. అసమానతలు తారా స్థాయికి పెరిగాయి. ఈ సమస్యలన్నింటి పైన మహాసభల్లో చర్చించి దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక వర్గాన్ని ఐక్యపర్చి ఉద్యమాలు, పోరాటాలు చేయడానికి మహాసభ తీర్మానాలు చేయనుంది. మహాసభల జయప్రదం కోసం ఉద్యోగ కార్మికులు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# పదవి దిగేందుకు ఎందుకు అంత తొందర.. త్వరలోనే అది జరుగుతుంది

వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసుంటే నగరం ఇలా ఉండేదా..?

ఎమ్మెల్యే వాస్తవాలు చెబితే ఎందుకు అంత ఉలికిపాటు

మేయర్ వసీంపై అర్బన్ టిడిపి నాయకుల ఆగ్రహం



అనంతపురం, కదిలించే వార్త/ నవంబర్ 28: పదవి దిగడానికి మేయర్ వసీం చాలా తొందర పడుతున్నారని... ఆరోజు తొందరలోనే వస్తుందని.. అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై వారు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, 13వ డివిజన్ ఇంచార్జ్ బండి కాశీ విశ్వనాథ్, టిడిపి నాయకులు రామలింగం, బెస్త వెంకట్, హరి తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మేయర్ వసీం నిత్యం అబద్దాలు చెబుతున్నారన్నారు. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసి ఉంటే నగరం ఇలా ఉండేదా అని నిలదీశారు. మీ డివిజన్ లో పరిస్థితి గురించి ఎమ్మెల్యే మాట్లాడితే ఎందుకు అంత ఎగిరెగిరి పడుతున్నావో అర్థం కావడం లేదన్నారు. మేయర్ స్థానంలో ఉండి కూడా నీ డివిజన్ కి ఏమి చేసుకోలేకపోయావన్నారు. మేయర్ పదవి నీకు అలంకారప్రాయంగా మారిందని విమర్శలు చేశారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో ఏ రోజైనా ప్రజల సమస్యలు పట్టించుకున్నావా అని నిలదీశారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ కు సంబంధించి ఎమ్మెల్యే మంత్రులను కలుస్తుంటే నీకెందుకు అంత కడుపుమంట అని ప్రశ్నించారు. జాతీయ రహదారి విస్తరణ పనులు ఎందుకు అంత వంకరగా తిరిగాయో సమాధానం చెప్పాలన్నారు. నీకు అంత చిత్తశుద్ధి ఉంటే టవర్ క్లాక్ వద్ద నీ భవనాన్ని ఎందుకు రోడ్డు వరకు వచ్చి కట్టుకున్నావని నిలదీశారు. మీ పాలనలో కుక్కలు, పందులు ఏ విధంగా స్వైర విహారం చేశాయో దానిని నిరసిస్తూ మీ కార్పొరేటర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కొరడాతో కొట్టుకున్న సంగతి మర్చిపోయావా అంటూ నిలదీశారు. ఆరోజు ఎందుకు నువ్వు ముందుకొచ్చి స్పందించలేదని నిలదీశారు. మేయర్ చెప్పినట్టు అధికారులకు వినొద్దని ఎమ్మెల్యే ఎక్కడ చెప్పారో నిరూపించాలన్నారు. నీ చేతగానితనాన్ని ఎమ్మెల్యే పై ఎందుకు నెట్టుతున్నారన్నారు. కౌన్సిల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైళ్లను అడ్డుకుంటూ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్నారన్నారు. నీకు నిజాయితీ ఉంటే వెయ్యి కోట్లతో ఏ పనులు చేశావో మీడియా ముందు వెల్లడించాలన్నారు. గతంలో కల్తీ మద్యం తాగి ఎంత మంది చనిపోయారో మీ ప్రభుత్వంలో అందరూ చూశారన్నారు. సామాజిక వర్గం అంటూ ఇప్పుడు ఎక్కడ లేని ప్రేమ చూపిస్తున్నారని.. గత వైసిపి ప్రభుత్వం లో ఎవరెవరికి పదవుల ఇచ్చారో అందరికీ తెలుసన్నారు. ఏ రోజైనా నువ్వు వైసిపి జెండా పట్టుకున్నావా అని ప్రశ్నించారు. కేవలం అనంత వెంకటరామిరెడ్డి ఇంటి వద్ద ఉండే కొంతమందికే పదవులు వచ్చాయని... ఈ విషయం వైసిపిలో ఎవర్ని అడిగినా చెప్తారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాజయాత్రకు సాయం, ఇమామ్, మౌజన్లకు వేతనాలు అలాగే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయన్నారు. వైసీపీకి అధికారం పోయాక.. నీకు మేయర్ పదవి భారంగా మారినట్టు ఉందని... ఒకసారి అవిశ్వాస తీర్మానం పెడితే మీ కార్పొరేటర్లు నిన్ను దించుతారని టిడిపి నాయకులన్నారు. మరోసారి ఎమ్మెల్యే గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని మేయర్ వసీం ను టిడిపి నాయకులు హెచ్చరించారు.

## జ్యోతిబా పూలే ఆశయాలకను గుణంగా
# కూటమి పాలన సాగుతోంది

మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నేతలు

అర్బన్ టీడీపీ కార్యాలయంలో పూలే వర్ధంతి కార్యక్రమం

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు




అనంతపురం,కదిలించే వార్త/ నవంబర్ 28: మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మహిళలకు విద్య అందాలని పరితపించిన మహనీయుడు జ్యోతిబా పూలే అన్నారు. అప్పటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా పూలే పోరాడారన్నారు. తన సతీమణిని సాయిత్రి బాయిని చదివించి.. బాలికా విద్యను ప్రోత్సహించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని కృషి చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్య విషయంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ప్రత్యేకించి అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి బీసీ సంఘం నాయకుడు జోగి రాజేంద్ర, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి వాల్మీకి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నెట్టెం బాలకృష్ణ, మణికంఠ బాబు, నాయకులు వడ్డే భవాని, శ్రీనివాస్ గౌడ్, దాడి రమేష్, సురేష్, రియాజ్, శివ, కరణం ప్రతాప్ టిడిపి బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలకు
# పూర్వ విద్యార్థులు గ్రైండర్, మిక్సీ వితరణ....



కనేకల్ న్యూస్ కదిలించే వార్త/ నవంబర్ 28: కనేకల్ క్రాస్ లోని డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాలకు పూర్వ విద్యార్థులు సామాజిక సేవాభావంతో ముందుకు వచ్చి గ్రైండర్ మరియు మిక్సీని దానం చేశారు.కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ఎం.విజయభాస్కర్ , వైస్ ప్రిన్సిపాల్ %ద% హెచ్. గంగాధర్ పూర్వ విద్యార్థులతో మాట్లాడి కొత్త గ్రైండర్ అందించాల్సిందిగా కోరారు.ఈ విజ్ఞప్తికి పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించి రూ.37,500/- సేకరించి కొత్త గ్రైండర్ మరియు మిక్సీని కొనుగోలు చేసి కాలేజీకి అందించారు. పూర్వ విద్యార్థి హెచ్‌డిసి హనుమంతు ప్రతినిధిగా కాలేజీకి విచ్చేసి పూజా కార్యక్రమంతో గ్రైండర్, మిక్సీని ప్రారంభించారు.ఈ సందర్భంగా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన హనుమంతు, తమ విద్యార్థి దశలోని అనుభవాలను పంచుకుంటూ పిల్లల భవిష్యత్తు, రానున్న పరీక్షలకు సంబంధించిన సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. వెంకట నాయుడు, సీనియర్ లెక్చరర్ డి. సుందర్‌రావు, ఎం. విజయ్ భాస్కర్, హెచ్. గంగాధర్, లోకనాథ్ , టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు



కళ్యాణదుర్గం కదిలించే వార్త/ నవంబర్ 28: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం దురదకుంట గ్రామానికి చెందిన గరికిపాటి సురేష్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు నవీన్‌పావని ల వివాహ రిసెప్షన్ వేడుకకు పట్టణంలో శ్రీ శ్రీనివాస కళ్యాణం మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి, మంజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి

నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు.



కళ్యాణదుర్గంకదిలించే వార్త/ నవంబర్ 28: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపు రామకృష్ణారెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ నాగరాజు, సర్పంచ్ బాపూజీ, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి,బంగారు గిరి ప్రసాద్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవిందప్ప, పైడి పాటి రాము,బోయ చిన్న ఈరప్ప,గొల్ల శంకరప్ప, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఉమెన్ కోఆర్డినేటర్ అవార్డు అందుకున్న డా. వినత

అవార్డును ఎస్ఆర్ఐటీ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాలు డా. వినత స్వీకరించారు



శింగనమల నియోజకవర్గం, విద్య,కదిలించే వార్త/ నవంబర్ 28: జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక బెస్ట్ ఉమెన్ కోఆర్డినేటర్ అవార్డును ఎస్ఆర్ఐటీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా. వినత అందుకున్నారు. మహిళా సాధికారత, విద్యారంగ సేవలు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, మార్గదర్శక కార్యక్రమాలు మరియు కమ్యూనిటీ అవుట్‌రిచ్ యాక్టివిటీలలో ఆమె చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపు, మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే వివిధ విశ్వవిద్యాలయ కార్యక్రమాలలో సమన్వయకర్తగా చూపిన ప్రతిభ ఈ పురస్కారానికి కారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవార్డును ఎస్ఆర్ఐటీ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాలు డా. వినత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు కళాశాల నిర్వహణ, అధ్యాపక వర్గం, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి
# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



పెనుగొండ **కదిలించే వార్త/ నవంబర్ 28:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ శనివారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడిన మంత్రి సవితమ్మ. మహిళోద్ధరణకు, వితంతు వివాహాలకు జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారన్న మంత్రి సవితమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకటగురుమూర్తి, దూండీ రాకేశ్, పేరేపి ఈశ్వర్, బ్రహ్మ చౌదరి, యాటగిరి రాంప్రసాద్, యర్రబోతు రమణారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు

## సచివాలయాల సిబ్బంది సమస్యలపై కమిషనర్ తో చర్చలు
## ఎన్ జి ఓస్ నాయకుల పోరాటాలు



అనంతపురం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** ఏపీ ఎన్జీవో నగర శాఖ అనంతపురం అధ్యక్షులు మనోహర్ రెడ్డి కార్యదర్శి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ బాలస్వామి కి వార్డు సచివాలయ ఉద్యోగులు



ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతపురం అర్బన్ నగరంలో ఉన్నటువంటి వార్డు సచివాలయాల్లో మహిళా ఉద్యోగులకు సంబంధించినటువంటి కనీస అవసరాలు అయినటువంటి టాయిలెట్స్,వాష్ రూమ్స్ లేవని కమిషనర్ గారికి చెప్పడం జరిగింది అంతేకాకుండా వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యంగా వెల్ఫేర్ సెక్రెటరీ మరియు ఎడ్యుకేషనల్ సెక్రటరీ సాధారణ సెలవులు ఇవ్వటంలో జాప్యం జరుగుతోంది వీరి లీవులకు సంబంధించి నోడల్ ఆఫీసర్ కి మంజూరు చేసే అధికారం ఇవ్వాలని కోరుచున్నాము, మెడికల్ లీవులు చైల్డ్ కేర్ లీవులు మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది వీటిని తొందరగా పరిష్కరించాలని చెప్పడం మరియు వార్డు సచివాలయాల్లో కంప్యూటర్స్, ప్రింటర్స్ చెడిపోయినప్పుడు వెంటనే వాటిని రిపేర్ చేసి ఇవ్వటానికి చర్యలు తీసుకోవాలని తద్వారానే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పడం జరిగినది . అంతేకాకుండా కుళ్లాయప్ప రికార్డు అసిస్టెంట్ కస్తూరిబాయ్ మున్సిపల్ హైస్కూల్లో పనిచేయుచున్న ఉద్యోగి కి పదోన్నతి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉంచిన మున్సిపల్ అధికారులు వారికి జూనియర్ అసిస్టెంట్ గా వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. పై విషయాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటానని ఏపీఎన్జీ జిఓ నగర శాఖ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో నగర నాయకులు రామ్నాథ్ రెడ్డి, దామోదర్, శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి,రామాంజనేయులు శివ నాగ ప్రసాద్, సుదర్శన్ శర్మ మరియు పెద్ద సంఖ్యలో వార్డు సచివాలయ ఉద్యోగులు ఇతర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇట్లు, నగర అధ్యక్షులు మనోహర్ రెడ్డి నగర కార్యదర్శి శ్రీధర్ బాబు ఏపీ ఎన్జీవో నగర శాఖ అనంతపురం.

## విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన
# మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే
### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




అనంతపురం,**కదిలించే వార్త, నవంబర్ 28 :** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ను పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాళులర్పించారు. అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిన సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే. లిమహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. లి తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి సమాజంలో మార్పులకు శ్రీకారం చుట్టిన ఆధునిక యుగపురుషుడు జ్యోతిరావు పూలే. స్త్రీలకు విద్య ఎందుకు అని అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలను ప్రారంభించి.. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే. సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలు ఎనలేనివి. పూలే ఆశయాలను ఆచరణలో పెడుతూ బీసీలను బ్యాక్‌బోన్ క్లాస్‌లుగా గుర్తించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. బీసీలకు సామాజిక న్యాయం అందించాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో బీసీలకు పెద్దపీట వేశారు. కేబినెట్‌లో 17 మంత్రి పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడంతో పాటు బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి కులానికి ప్రాతినిధ్యం కల్పించారు. పూలే ఆశయాల సాధన కోసం వైఎస్ జగన్ హయాంలో విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చాం. జ్యోతిరావు పూలే ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. బి ద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ వైద్య విద్యను దగ్గర చేయాలన్న సదుద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజ్ లను తీసుకువచ్చారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే దిశగా అడుగులు వేస్తోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూ పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు పోతాం అన్నారు.

## నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ సచివాలయం ఉద్యోగుల కమిటీ కమిషనర్ ను, డిప్యూటీ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు



అనంతపురం,**కదిలించే వార్త, నవంబర్ 28 :** నూతనంగా ఎన్నికైన అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ సచివాలయం ఉద్యోగుల కమిటీ సభ్యులు గౌరవనీయులైన కమిషనర్ ని మరియు డిప్యూటీ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భం గా సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని ప్రధాన సమస్యలను ఇక ఈ బాడీ మీ ముందుకు తీసుకొస్తుందని తెలియచేయడం జరిగినది. కమీషనర్ ఉద్యోగ సంఘ నాయకులే కనుక కి విలువైన సలహాలు సూచనలు అందించాలని అందరూ ఒక్కటిగా ప్రజా సేవలో భాగం అవుతాం అని తెలియచేయడం జరిగినది. అందులో భాగంగా సచివాలయం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలైనా, మహిళా ఉద్యోగులకు అందించవలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది అదేవిధంగా ప్రింటర్లు పనిచేయడం లేదు, మరియు ప్రతి



సచివాలయానికి స్టేషన రీ ఇవ్వవలసిందిగా కోరడమైనది. అదేవిధంగా ఇకమీదట తదుపరి సమస్యల గురించి అధికారులకు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇందులో ప్రెసిడెంట్ వీర నారప్ప జనరల్ సెక్రెటరీ వినయ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ ట్రెజరర్ ముత్యాలప్ప అసోసియేట్ ప్రెసిడెంట్ జ్యోతి ఇతర ఈసీ సభ్యులు హరినాథ్ రెడ్డి, శ్రీనాథ, ప్రశాంత్, అనిల్, మృదుల, సోమశేఖర్, వెంకట సునీల్ కుమార్, మధు, పల్లవి, కలవడం జరిగినది.

## ఓటరు జాబితా స్పెషల్ విజన్%-%2025 ప్రీ-ఆక్టివిటీలను వేగవంతంగా పూర్తి చేయాలిు ధర్మవరం అర్బన్ బిఎల్ఓలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



ధర్మవరం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 ప్రీ-ఆక్టివిటీల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ధర్మవరం అర్బన్ బూత్ లెవల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రీ-ఆక్టివిటీలను సమయానుసారం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశాలు

### సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ

ప్రస్తుతం జరుగుతున్న ప్రీ-ఆక్టివిటీ క్యాంపెయిన్లో ఎలెక్షన్ కమిషన్ నిర్దేశించిన విధంగా ఎలక్ట్రోల్ రోల్ డేటాను వేగంగా, ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఓటర్ల వివరాలు, చిరునామాలు, కుటుంబాల మ్యాపింగ్, గృహ నంబర్లు వంటి అంశాల్లో తప్పులకు తావు ఇవ్వకుండా అత్యంత జాగ్రత్తతో పని చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు క్షేత్రస్థాయిలో తిరిగి నిజమైన డేటాను సేకరించి మ్యాపింగ్ చేయడం ద్వారా ప్రగతి స్పష్టంగా కనిపిస్తుందని సూచించారు. మార్గదర్శకాల ప్రకారం చేయవలసిన ప్రతి చర్యను సమయానుకూలంగా పూర్తి చేయాలని, ఆలస్యం జరగకుండా పర్యవేక్షణను పెంచాలని సూచించారు. అలాగే, ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి బూత్‌కు సంబంధించి డేటా 100% ఖచ్చితత్వంతో ఉండేలా లు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### సమావేశంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ

ప్రీ-ఆక్టివిటీ క్యాంపెయిన్‌లో లు తప్పనిసరిగా మార్గదర్శకాలను పాటించాలి, ఓటరు జాబితాలో ఉన్న సమాచారాన్ని రివాలిడేట్ చేసి, ఫీల్డ్ మ్యాపింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, అర్బన్ %దీూా%లు మరియు ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రత, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యంు ధర్మవరంలోని బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



ధర్మవరం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** ధర్మవరంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో గల బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం, వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యార్థినుల వసతి గదులు తదితర సౌకర్యాల స్థితిని పూర్తిగా పరిశీలించారు.

### విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యక్ష సంభాషణ

సందర్శనలో కలెక్టర్ గారు హాస్టల్‌లో ఉన్న విద్యార్థినులతో స్వయంగా క్రింది అంశాలపై మాట్లాడారు భోజనం నాణ్యతపై వసతి గదుల శుభ్రతపై మరుగుదొడ్ల పనితీరుపై నీటి, కాంతి వంటి మౌలిక సదుపాయాల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తెలియజేయాలని, ప్రభుత్వం విద్యార్థి సంక్షేమానికి అందిస్తున్న పథకాలు, వసతి సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. "బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలి" అని విద్యార్థినులను ప్రోత్సహించారు.

### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

అనంతరం అధికారులతో మాట్లాడుతూ హాస్టల్‌లోని అమ్మాయిలను మన పిల్లలలా చూసుకోవాలి విద్యార్థినుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి రాత్రి పహారా, ప్రాంగణంలో వెలుగు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఏ చిన్న సమస్య అయినా ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని ఆహార నాణ్యత, నీటి వ్యవస్థ, శుభ్రతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ పేర్కొంటూ "పాఠశాలలు, హాస్టళ్లు విద్యార్థుల రెండో ఇల్లు. ఇక్కడి ప్రతి విద్యార్థి భద్రత, సౌకర్యాలు ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యం" అని అన్నారు. సందర్శనలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి, హాస్టల్ వార్డెన్‌లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్‌లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాలు



ధర్మవరం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందిస్తున్న సేవల నాణ్యత, పరిసరాల శుభ్రత, మౌలిక సదుపాయాల స్థితి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

### సందర్శనలో కలెక్టర్

బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాలు, బస్టాండ్‌లోని షాపులు, వేచివుండే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, లైటింగ్ సదుపాయాలు మరియు ప్రయాణికులకు అవసరమైన ఇతర సౌకర్యాలను వ్యక్తిగతంగా తనిఖీ చేశారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ధర్మవరం బస్టాండ్‌లో పారిశుధ్య నిర్వహణ ప్రాధాన్యతను పెంచాలని, రోజువారీగా శుభ్రత చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, బాత్రూములు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబండ్లు ఏర్పాటు చేసి తరచుగా ఖాళీ చేయాలి. ప్రయాణికులు సౌకర్యంగా కూర్చునే వేచివుండే ప్రదేశాలను పునరుద్ధరించాలి. రాత్రివేళల్లో కూడా భద్రత, వెలుగు సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. దుకాణాలు, కాంటీన్లు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే విషయాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తామని అధికారులకు సూచించారు. ప్రజలు ప్రయాణించే ప్రదేశాల్లో శుభ్రత, భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యమని కలెక్టర్ పేర్కొంటూ, ఆర్టీసీ అధికారులు తమ పని తీరు మరింత మెరుగుపరచి బస్టాండ్‌ను ఆదర్శ కేంద్రంగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



ధర్మవరం,**కదిలించే వార్త, నవంబర్ 28 :** ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అక్షిత్‌కు కొత్త జీవం: మంత్రి సత్యకుమార్ యాదవ్ సహాయంతో విజయవంతమైన శస్త్రచికిత్స

### చిన్నారి అక్షిత్‌కు కొత్త జీవయతక్షణ చర్యలు తీసుకున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
### పుట్టుకతో నిశ్చలమైన కాళ్లకు జీవయమంత్రివర్యుల సహకారంతో చికిత్స సఫలీకృతం



ధర్మవరం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామానికి చెందిన కణం విశ్వనాథ్ కి ఇద్దరు కవల పిల్లలు. ఇద్దరిలో ఒక బాలుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉండగా, చిన్నారి అక్షిత్ పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయని పరిస్థితిలో జన్మించాడు. పుట్టినప్పటి నుండి కాళ్లు నిశ్చలంగా ఉండడంతో నడవలేని స్థితి నెలకొంది. కుటుంబం అనేక చోట్ల చికిత్స కోసం దర్శించుకున్నా పెద్దగా మార్పు లేక, తీవ్ర నిస్సహాయ స్థితిలో జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ బాధను వివరించి, ఆశ్రయం కోసం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని ప్రత్యక్షంగా సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ హృదయపూర్వకంగా స్పందించారు. చిన్నారి వైద్య వివరాలను స్వయంగా పరిశీలించి, వెంటనే తిరుపతిలోని బర్డ్ ప్రత్యేక వైద్యశాల వైద్యులతో మాట్లాడారు. అత్యవసర శస్త్రచికిత్స చేయించేందుకు అవసరమైన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించి, బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. మంత్రివర్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం చిన్నారి అక్షిత్ ఆరోగ్యంగా కోలుకుని ఇంటికి చేరుకున్నారు. పిల్లవాడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం కుటుంబానికి ఎంతో నైతిక బలం నిచ్చింది. తమ కుమారుడికి కొత్త ఆశను అందించినందుకు కృతజ్ఞతాభివందనాలతో బాలుడి తల్లిదండ్రులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర సమయంలో మాకు సహాయం చేసి, మా పిల్లవాడికి జీవం పోశారు%౹౯% మేము జీవితాంతం ఆ ఉపకారాన్ని మరువం అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## డిసెంబర్ 5న జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో మెగా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త, నవంబర్ 28 :** జిల్లాలో డిసెంబర్ 5, 2025న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ మేరకు లిమెగా తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశం ను ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సమగ్ర ప్రణాళికతో నిర్వహించేందుకు శుక్రవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలోని చాంబర్లో కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులు, విద్యాశాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, అభ్యాస ఫలితాలు, హాజరు, ప్రవర్తన, అభ్యాస అంతరాలు వంటి అంశాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

### కలెక్టర్ సూచించిన కీలక అంశాలు:-

డిసెంబర్ 5న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా నిర్వహణ తప్పనిసరి. విద్యార్థుల అభ్యాస ఫలితాలపై చర్చించేందుకు తల్లిదండ్రులను పెద్దఎత్తున ఆహ్వానించాలి. సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేయాలి. అన్ని , మండల పరిషత్, రెసిడెన్షియల్, , ప్రభుత్వ, మోడల్ స్కూళ్లు జూనియర్ కాలేజీలు ఇందులో భాగస్వామ్యం కావాలి. ప్రతి తరగతి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పురోగతి, హాజరు, ప్రవర్తన, అభ్యాస లోపాలు తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా చర్చించాలి. అసెస్‌మెంట్ బుక్స్ మరియు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పూర్తిగా అప్డేట్ చేయాలి. లు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్ష ఏపీసీ దేవరాజు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వీ.వి.ఎస్. శర్మ, ఆనందకుమార్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో ?66.95 కోట్లు విలువైన అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు డిపాజిట్లపై భారీ అవగాహన కార్యక్రమం ప్రారంభం
### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




పుట్టపర్తి, **కదిలించే వార్త, నవంబర్ 28 :** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చేపట్టిన 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం ద్వారా గత పదేళ్లుగా లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాల నుంచి ప్రజలు తమ డబ్బును తిరిగి పొందేలా విస్తృత అవగాహన కల్పించేందుకు ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పోస్టర్లు ఆవిష్కరించడం ద్వారా ప్రారంభించారు.

### ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో మొత్తం 2,88,083 లావాదేవీలు నిలిచిపోయిన ఖాతాలు ఉన్నాయని, వాటిలో ?66.95 కోట్లు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులు సంబంధిత బ్యాంకుల హెడ్ ఆఫీసుల నుంచి ఆర్‌బీఐకి బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

జిల్లాలో అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు నగదు నిల్వలు:-

### వ్యక్తిగత ఖాతాలు
### డబ్బును తిరిగి పొందే విధానం

అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉన్న వారు ఆధార్, పాన్, పాస్‌పోర్ట్ ఫోటోతో సమీప బ్యాంకు శాఖను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేయాలి. బ్యాంకు ఖాతాలు పునరుద్ధరించబడిన తర్వాత, ఆర్‌బీఐతో పరస్పర ధృవీకరణ ప్రక్రియ అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుంది. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో: వారసులు డెత్ సర్టిఫికేట్, కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో పాటు బ్యాంకు కోరిన అవసరమైన ఇతర ఆధారాలను సమర్పిస్తే, అన్‌క్లెయిమ్డ్ నగదును పొందవచ్చు. కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం రమణకుమార్, సిపిఓ విజయకుమార్ పాల్గొన్నారు.

## సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్ ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, **కదిలించే వార్త, నవంబర్ 28 :** పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్ ను శుక్రవారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్ లో కొంచెం నీటి నిల్వ ఉందని, ఆ నీటిని బొప్పేపల్లి చెరువుకు 29వ డిస్ట్రిబ్యూటర్ ద్వారా వదిలేసి తరువాత రిజర్వాయర్ లో నీటి నిల్వను తగ్గించి, రిజర్వాయర్ గేట్ లోపల ప్లేట్ వెల్డింగ్ ని తొలగించి కొత్త సిస్టంని అమర్చి మళ్లీ రిజర్వాయర్ ని నింపడం జరుగుతుందని, పుట్లూరు చెరువుకు నీరు విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందని హెచ్.ఎల్.సి ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్ లో ఉన్న నీటిని త్వరగా తరలించి గేటుని మరమ్మతు చేయాలని సూచించారు. ఉన్న నీరు వృథా కాకుండా బొప్పేపల్లి చెరువుకు నీటిని పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్, తహసీల్దార్ శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710